TELTEL/2021/81079
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
శనివారం, ఏప్రిల్ 13, 2024 సంపుటి : 4 సంచిక : 186 వెల : రూ. 6.00 పేజీలు : 09
హైదరాబాద్ CIRCULATED FROM TELANGANA AND ANDHRAPRADESH

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

# సర్వోదయ నాయకుడు మురారిలాల్ కన్నుమూత



న్యూఢిల్లీ: సామాజిక కార్యకర్త, సర్వోదయ, చిప్కో ఉద్యమాల నాయకుడు మురారి లాల్(91) శుక్రవారం రిషికేశ్‌లోని ఎయిమ్స్‌లో తుది శ్వాస విడిచారు. ఆయన తన జీవితమంతా సామాజిక సేవకే అంకితం చేశారు. చిప్కో ఉద్యమ నేత, పర్యావరణ వేత్త చండీ ప్రసాద్ భట్ సహా పలువురు సామాజిక కార్యకర్తలు లాల్ మృతికి సంతాపం తెలిపారు. మురారి లాల్ కృషిని ఉత్తరాఖండ్ ప్రభుత్వంతో పాటు దేశంలోని పలు ప్రఖ్యాత సంస్థలు గుర్తించి గౌరవించాయి.

# జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ: ప్రధాని మోదీ

- త్వరలో అసెంబ్లీ ఎన్నికలు
- ఉదంపూర్ ర్యాలీలో కీలక ప్రకటన



**అక్షర విజేత ఉదంపూర్ :** లోక్‌సభ ఎన్నికలకు ముందు జమ్మూ కాశ్మీర్‌పై ప్రధాని మోదీ కీలక ప్రకటన చేశారు. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాతోపాటు, త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఉదంపూర్‌లో శుక్రవారం జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ ప్రసంగించారు. "మోడీ చాలా ముందుచూపుతో ఆలోచిస్తారు. కాబట్టి ఇప్పటివరకు జరిగింది కేవలం ట్రైలర్ మాత్రమే. కొత్త జమ్మూ %--% కాశ్మీర్ నూతన, అద్భుతమైన భవిష్యత్‌ను రూపొందించడంలో నేను బిజీగా ఉంటున్నా. జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే సమయం ఎంతో దూరంలో లేదు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర హోదాను కూడా పొందుతుంది" అంటూ మోదీ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం, దాడులు, రాళ్లదాడులు, సరిహద్దు కాల్పుల భయం లేకుండా రానున్న లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయని మోదీ అన్నారు.

(- మిగిలినది 2వ పేజీలో )

# కవితకు మూడు రోజుల కస్టడీకి కోర్టు అనుమతి

- కవిత పిటిషన్‌ను తిరస్కరించిన కోర్టు
- 15న తిరిగి హాజరుపరుచాలని ఆదేశాలు
- కుటుంబ సభ్యులకు..న్యాయవాదులకు ములాఖత్



హైదరాబాద్ : ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో బీఆరెస్ ఎమ్మెల్సీ కవితకు మూడు రోజుల పాటు సీబీఐ కస్టడీకి రౌస్ అవెన్యూ కోర్టు అనుమతించింది. కోర్టు అనుమతించడంతో తీహార్ జైలులో ఉన్న కవితను సీబీఐ తమ కస్టడీలోకి తీసుకుని విచారించనుంది. అయితే కవిత న్యాయవాదులు సీబీఐ అరెస్టును సవాల్ చేస్తూ వేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. కవితను జైలులోనే అరెస్టు చేసిన సీబీఐ శుక్రవారం రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచింది. కేసులో మరిన్ని వివరాలు రాబట్టేందుకు కవితను విచారించేందుకు ఐదు రోజుల కస్టడీ అనుమతించాలని కోర్టును సీబీఐ కోరింది. సీబీఐ అభ్యర్థను అనుమతించిన కోర్టు కవితకు 14వ తేదీ వరకు కస్టడీ విధించింది. 15వ తేదీన ఉదయం 10గంటలకు తిరిగి ఆమెను కోర్టులో హాజరుపరుచాలని ఆదేశించింది. సీబీఐ తన 11పేజీల కస్టడీ పిటిషన్‌లో కవితపై సంచలన అభియోగాలు మోపింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సౌత్ గ్రూప్‌లో కవిత ప్రధాన సూత్రధారి అని కోర్టుకు నివేదించింది.

(- మిగిలినది 2వ పేజీలో )

# 17న భద్రాచలం సీతారాముల కల్యాణోత్సవం



సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 17న సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లుగా ఆలయ కమిటీ తెలిపింది. 18వ తేదీన శ్రీ స్వామివారి పట్టాభిషేకం మహోత్సవం నిర్వహించనున్నారు. సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఆలయ కమిటీ భారీ ఏర్పాట్లు చేపట్టింది. ఉత్సవాలను వీక్షించే భక్తుల కోసం కల్యాణోత్సవం, పట్టాభిషేకం టికెట్లను దేవస్థానం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.
భక్తులకు శ్రీ స్వామివారి తలంబ్రాలు అందచేసేందుకు భద్రాచలం పట్టణంలోని వివిధ ప్రదేశాల్లో 60కౌంటర్లు ఏర్పాటు చేసి 250క్వింటాళ్ల తలంబ్రాల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. శ్రీ స్వామివారి లడ్డూ ప్రసాదాల విక్రయాలకు 19కౌంటర్లు ఏర్పాటు చేసి 2లక్షల 50వేల లడ్డూలు సిద్ధం చేశారు. వేసవి నేపథ్యంలో భక్తులకు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించనున్నారు. గోదావరి ఆఘగాడ్, విస్తా కాంప్లెక్స్‌ల వద్ద ఉచిత వసతి షెల్టర్లు ఏర్పాటు చేసినట్లుగా ఆలయ కమిటీ తెలిపింది.

# హైకమాండ్ ఆదేశిస్తే వైదొలుగుతా!



మైసూరు, ఏప్రిల్ 12: ముఖ్యమంత్రి పదవిపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి పదవి విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయమే తనకు శిరోధార్యమని, పదవిలో కొనసాగమంటే కొనసాగుతానని, లేదంటే దిగిపోతానని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది మే నెలలో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ముఖ్యమంత్రి పదవి విషయంలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య తీవ్ర పోటీ నెలకొనగా మొదటి రెండున్నరేండ్లు సిద్ధరామయ్య, తర్వాత రెండున్నరేండ్లు డీకే శివకుమార్‌కు దక్కేలా ఒక అంతర్గత ఒప్పందం జరిగిందనే వార్తలు వచ్చాయి. దీని ప్రకారం రెండున్నరేండ్లు పూర్తైన తర్వాత డీకే శివకుమార్‌కు పదవి అప్పగిస్తారా అనే ప్రశ్నకు సిద్ధరామయ్య ఈ మేరకు సమాధానం ఇచ్చారు.

# ధర తగ్గిస్తే ఊరుకోం

- వ్యాపారులు కుమ్మక్కైతే కఠిన చర్యలు
- మిల్లర్లు, ట్రేడర్ల లైసెన్స్ రద్దుతోపాటు బ్లాక్‌లిస్ట్‌లో పెట్టండి
- రైతులు ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాతే మార్కెట్‌కు తేవాలి
- ధాన్యం కొనుగోళ్లపై సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు



హైదరాబాద్, ఏప్రిల్ 12 : రైతులు అమ్ముకునే ధాన్యాన్ని తకువ ధరకు కొనుగోలు చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతులను మోసం చేసే మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై శుక్రవారం ఆయన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మారెట్ యార్డుల్లో తకువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల లైసెన్సులను రద్దు చేయాలని, కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి నిషేధిత జాబితాలో చేర్చాలని ఆదేశించారు. కొన్నిచోట్ల తేమ ఎకువగా ఉన్నదంటూ వ్యాపారులు, మిల్లర్లు ధరలో కోత పెడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. రైతులు ధాన్యాన్ని కళ్లాల నుంచి నేరుగా కాకుండా ఒకటి రెండు రోజులు ఆరబెట్టి తీసుకొనిరావాలని కోరారు.

(- మిగిలినది 2వ పేజీలో )

# ఆపరేషన్ చేయూత'తో సత్ఫలితాలు

- మావోయిస్ట్ కుటుంబాలకు కౌన్సిలింగ్
- నలుగురు దళ సభ్యుల లొంగుబాటు
- లొంగిపోయిన వారికి చెక్కుల పంపిణీ



ఖమ్మం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసులు చేపట్టిన "ఆపరేషన్ చేయూత" కార్యక్రమం సత్ఫలితాలిస్తోంది. పోలీసుల ఆధ్వర్యంలో చర్ల పోలీస్ స్టేషన్లో మావోయిస్టు పార్టీ కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాల్లో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అమాయక ప్రజలను బలవంతంగా మావోయిస్టు పార్టీలోకి చేర్చుకుంటున్నారని అన్నారు. తమ ఉనికి ,స్వార్థ ప్రయోజనాల కోసం చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర, చిన్న చిన్న సమస్యలు,కారణాల వలన కుటుంబాలను వదిలేసి తెలిసీ తెలియక మావోయిస్టు పార్టీలోకి వెళ్లి చాలామంది అమాయకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. జనజీవన స్రవంతిలో కలవడానికి పోలీసు కుటుంబ సభ్యులకు అన్ని రకాల ప్రోత్సాహాన్ని అందించనున్నట్లు చెప్పారు. మావోయిస్టుల్లో పనిచేస్తున్న దళ సభ్యులంతా లొంగిపోయి ప్రభుత్వ ఫలాలను పొందాలని కోరారు.

(- మిగిలినది 2వ పేజీలో )

# నేడు భారత దేశ చరిత్రలోనే బ్లాక్ డే

1919, ఏప్రిల్ 13 భారత దేశ చరిత్రలో బ్రిటిష్ పాలకుల దమనకాండకు పరాకాష్ఠగా, చరిత్ర సాక్ష్యంగా నిలిచిన చీకటి దినం. భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో అత్యంత దురదృష్టమైన, హేయమైన సంఘటన జలియన్ వాలాబాగ్ ఉదంతం. నాటి బ్రిటిష్ పాలకుల చర్యలకు వందలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యం. శతాబ్ద కాలం గడిచినా చెరగని నెత్తుటి మరకల జ్ఞాపకం. పంజాబ్, బెంగాల్‌లో నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం.

# స్వింగ్ స్టేట్స్ మొగ్గు ఎటో?

- ఎన్నికల్లో కీలకంగా మహారాష్ట్ర, బీహార్, పశ్చిమ బెంగాల్
- మొత్తం లోక్‌సభ స్థానాల్లో పావు వంతు ఈ రాష్ట్రాల నుంచే
- గత ఎన్నికల్లో మూడింటా ఎన్డీఏకు గణనీయ ఫలితాలు
- ఈసారి మాత్రం గట్టి పోటీ ఎదుర్కొంటున్న కమలదళం
- మోదీని గద్దె దించాలంటే ఇక్కడ నిలువరించాల్సిందే
- ఇండియా కూటమికి అసలు పరీక్ష ఈ మూడు రాష్ట్రాల్లోనే
- సర్వేల అంచనాలకు సైతం అందని ప్రజాభిప్రాయం




న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: లోక్‌సభ ఎన్నికల్లో గెలిచి మూడోసారి కూడా అధికారం చేపట్టాలనేది ఎన్డీఏ పట్టుదల. ఎలాగైనా మోదీని గద్దె దించాలనేది ఇండియా కూటమి కల. ఈ హోరాహోరీ పోరులో ఎవరి లక్ష్యం నెరవేరుతుందో నిర్ణయించే కీలక రాష్ట్రాలు బీహార్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్. ఈ మూడు రాష్ట్రాల్లో 130 స్థానాలు ఉన్నాయి. అంటే, మొత్తం లోక్‌సభ స్థానాల్లో దాదాపు పావు వంతు స్థానాలు ఈ మూడు రాష్ట్రాలవే. ఈ మూడు రాష్ట్రాల్లో కనుక ఎన్డీఏను నిలువరించగలిగితే మోదీని గద్దె దించే లక్ష్యాన్ని ఇండియా కూటమి సగం చేరుకున్నట్టే. ఈ రాష్ట్రాల్లో కనుక గత ఎన్నికల్లో సాధించిన ఫలితాలను పునరావృతం చేస్తే మూడోసారి కూడా అధికారం చేపట్టేందుకు మోదీకి మార్గం సుగమం అయినట్టే. అందుకే ఇరుపక్షాలూ ఈ మూడు రాష్ట్రాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ప్రజాభిప్రాయం ఏంటో సర్వేలకు, రాజకీయ పండితుల అంచనాలకూ అందడం లేదు.

(- మిగిలినది 2వ పేజీలో )

# జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ: ప్రధాని మోదీ

దశాబ్దాల తర్వాత జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదం, వేర్పాటువాదం, రాళ్ల దాడి, దాడులు, సీమాంతర ఉగ్రవాదానికి భయపడకుండా ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఇవి ఇప్పుడు ఏమాత్రం ఎన్నికల సమస్యలు కావని, ఇంతకుముందు వైష్ణో దేవి, అమర్‌నాథ్ యాత్రల భద్రతపై ఆందోళన ఉండేదని, అయితే ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, జమ్మూ కాశ్మీర్‌లో అభివృద్ధి జరుగుతోందని, ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం బలపడుతోందని మోదీ చెప్పారు.

దేశంలోని మెజారిటీ ప్రజల మనోభావాలను పట్టించుకోవడం లేదని, కేవలం సెంటిమెంట్లతో ఆడుకోవడంలోనే ఆనందిస్తున్నారని కాంగ్రెస్, భారత కూటమిపై ప్రధాని మండిపడ్డారు. "కోర్టు శిక్ష అనుభవించి, బెయిల్‌పై ఉన్న వ్యక్తి అలాంటి నేరస్థుడి ఇంటికి వెళ్లి శ్రావణమాసంలో మటన్ వండుతూ ఆనందిస్తూ దేశ ప్రజలను ఆటపట్టించేందుకు వీడియో తీస్తారు. చట్టం ఎవరినీ ఏమీ తినకుండా ఆపలేదు కానీ ఈ వ్యక్తుల ఉద్దేశాలు వేరే ఉన్నాయి. మొఘలులు ఇక్కడ దాడి చేసినప్పుడు, దేవాలయాలను కూల్చివేసే వరకు వారు సంతృప్తి చెందలేదు. కాబట్టి మొఘల్‌ల మాదిరిగానే, వారు శ్రావణ మాసంలో మాంసం తినే వీడియోను చూపించి దేశ ప్రజలను ఆటపట్టించాలనుకుంటున్నారు%శా%" అని రాహుల్‌గాంధీని ఉద్దేశించి మోదీ విమర్శించారు.

బీజేపీకి రామమందిరం ఎన్నికల సమస్య అన్న కాంగ్రెస్ వాదనలను తోసిపుచ్చిన ప్రధాని మోదీ, ఇది ఎన్నటికీ ఎన్నికల సమస్య కాదని, ఎన్నికల సమస్యగా మారదని అన్నారు. "బీజేపీ పుట్టకముందే రామ మందిరం కోసం పోరాటం సాగుతోంది%శా% విదేశీ ఆక్రమణదారులు మన దేవాలయాలను ధ్వంసం చేసినప్పుడు, భారతదేశ ప్రజలు తమ మత స్థలాలను కాపాడుకోవడానికి పోరాడారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాల నేతలు పెద్ద పెద్ద బంగ్లాలలో నివాసం ఉంటున్నారు కానీ రామ్‌లల్లా టెంట్ మార్చే విషయంలో మాత్రం వెనుదిరిగారు.." అని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో ఐదు దశల్లో ఓటింగ్ జరగనుంది. అన్ని రాష్ట్రాలలాగే ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగుతుంది. బారాముల్లా, శ్రీనగర్, అనంతనాగ్- రాజౌరి, ఉదంపూర్, జమ్మూ ఐదు లోక్‌సభ స్థానాలకు ఏప్రిల్ 19న ఎన్నికలు జరగనున్నాయి. ఉదంపూర్ పార్లమెంటుకు కాంగ్రెస్ చౌదరి లాల్ సింగ్‌ను పోటీలో నిలబెట్టింది. డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ (%ఖ్రూరా%) ఆ స్థానం నుండి జీఎం సరూరిని రంగంలోకి దింపింది.

# స్వింగ్ స్టేట్స్ మొగ్గు ఎటో?

**బెంగాల్‌లో ఇండియా కూటమి విచ్ఛిన్నం**

42 సీట్లున్న పశ్చిమ బెంగాల్‌లో ఏడు విడత ల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడ బీజేపీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు ఒంటరిగా బరి లో నిలవగా కాంగ్రెస్, కమ్యూనిస్టులు కూటమిగా పోటీ చేస్తున్నాయి. అయితే, 2014 త ర్వాత బెంగాల్‌లో వేగంగా ఎదిగిన బీజేపీ.. కాంగ్రెస్, కమ్యూనిస్టుల ఓటుబ్యాంకును తనవైపు తిప్పుకున్నది. దీంతో మెజారిటీ స్థానాల్లో ఇప్పుడు బీజేపీ %-- % తృణమూల్ కాంగ్రెస్ మధ్య నే హెూరాహెూరీ పోరు సాగుతున్నదని సర్వేలు చెప్తున్నాయి. గత ఎన్నికల్లో ఇక్కడ తృణమూ ల్ కాంగ్రెస్ 22, బీజేపీ 18, కాంగ్రెస్ రెండు స్థానాలు గెలిచాయి. ఇక్కడ సీట్ల పంపిణీ కుదరక ఇండియా కూటమి విచ్ఛిన్నం కావడం బీ జేపీకి కలిసి వచ్చే అవకాశం ఉంది. 2014 ఎ న్నికల్లో 17 శాతం ఓట్లు సాధించిన బీజేపీ 20 19 ఎన్నికల నాటికి 40 శాతానికి పెరిగింది. ఈ ఓట్లను కనుక బీజేపీ కాపాడుకోగలిగితే ఆ పార్టీ మంచి స్థానాలను సాధించుకునే అవకాశముంది. అయితే, బీజేపీకి ఇక్కడ వ్యవస్థాపక బలం లేదు. పార్టీలో సువేందు అధికారి, దిలీ ప్ ఘోష్, సుకంత మజుందర్ నేతృత్వంలో మూడు వర్గాలు ఉండటం ఆ పార్టీకి మైనస్. ఇక, రాష్ట్రంలో దాదాపు 30 శాతం వరకు ఉ న్న మైనారిటీ ఓట్లు తృణమూల్ కాంగ్రెస్‌కు ప్ర ధాన బలం. అయితే కాంగ్రెస్, కమ్యూనిస్టులు వేరుగా పోటీ చేస్తుండటంతో ఈ ఓట్లు చీలితే మాత్రం ఆ పార్టీకి మైనస్ కావచ్చు.

**బీహార్‌లో ఈసారి ఎన్డీఏకు 'సారీ'యేనా ?**

గత రెండు ఎన్నికల్లోనూ ఎన్డీఏ వైపు నిలిచిన బీహార్‌లో ఈసారి గట్టి పోటీ నెలకొన్నది. 20 19 ఎన్నికల్లో నితీశ్ కుమార్ సారథ్యంలోని జేడీయూతో కలిసి పోటీ చేసిన బీజేపీ ఏకంగా 40 స్థానాలకు గానూ 39 స్థానాలను దక్కించుకుంది. తర్వాత కొంతకాలం నితీశ్ ఇండి యా కూటమితో కలిసి మళ్లీ ఎన్డీఏలోకి చేరిపోయారు. ఇలా కూటములు మార్చడం వల్ల ని తీశ్‌పై ప్రజల్లో విశ్వసనీయత తగ్గిందనే అంచనాలు ఉన్నాయి. నితీశ్ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వంపై, బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కూడా బీహార్‌లో ఎన్డీఏ ఓట్లను తగ్గించవచ్చు. అయితే, నితీశ్ కుమార్‌కు రాష్ట్రంలో 36 శాతం ఉన్న ఈబీసీ ఓటర్లలో బలం ఉండటం బీజేపీకి కలిసిరావ చ్చు. దళితుల్లో మంచి ఆదరణ ఉన్న చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ(రా మ్ విలాస్) కూడా కూటమిలో ఉండటం ఎన్డీఏకు మేలు చేయవచ్చు. మరోవైపు కమ్యూనిస్టులు కలిసి రావడం, ముస్లిం-బీసీ ఓటు బ్యాంకు ఇండియా కూటమికి అనుకూలంగా మారే అవకాశం ఉంది. ఇక, బీహార్‌లో ఇండి యా కూటమికి ప్రధాన బలంగా ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ కనిపిస్తున్నారు. మొత్తంగా గత ఎన్నికల్లో లాగా ఈసారి బీహార్‌లో ఏకపక్ష ఫలితాలను సాధించడం ఎన్డీఏ కూటమికి అం త సులువు కాదనేది విశ్లేషకుల అభిప్రాయం.

**మహారాష్ట్రలో మెజారిటీ స్థానాలు ఎవరికో ?**

దేశంలో ఉత్తరప్రదేశ్ తర్వాత అత్యధిక లోక్‌సభ స్థానాలు ఉన్నది మహారాష్ట్రలోనే. 2019 ఎన్నికల్లో ఇక్కడి 48 స్థానాల్లో ఎన్డీఏ కూటమి 41 సీట్లు దక్కించుకుంది. అయితే, తర్వాతి కాలంలో వేగంగా పరిణామాలు మారాయి. శి వసేన ఎన్డీఏను వీడి కాంగ్రెస్, ఎన్సీపీతో జట్టుకట్టింది. తర్వాత శివసేనను ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీని అజిత్ పవార్ చీల్చడం, వీరిద్దరూ బీ జేపీతో కలవడం వేగంగా జరిగిపోయాయి. ఇ ప్పుడు ఎన్డీఏలో బీజేపీ, శివసేన(ఏక్‌నాథ్ షిం దే), ఎన్సీపీ(అజిత్ పవార్) ఉన్నాయి. ఇండి యా కూటమిగా కాంగ్రెస్, శివసేన(ఉద్ధవ్ ఠా క్రే), ఎన్సీపీ(శరద్ పవార్) కలిసి పోటీ చేస్తున్నాయి. ఈసారి రెండు కూటముల మధ్య హెూరీహెూరీ పోటీ ఉన్నదని అన్ని సర్వేలు చెప్తున్నాయి. దీంతో అప్రమత్తమైన బీజేపీ.. మరిం త బలం పెంచుకునేందుకు రాజ్ ఠాక్రే నేతృత్వంలోని ఎంఎన్ఎస్‌ను కలుపుకున్నది. దశాబ్దాలుగా మహారాష్ట్ర నేలపై ప్రభావం చూపిన శివసేన, ఎన్సీపీ చీలికకు కారణమనే అపప్రధ బీజేపీకి ఈ ఎన్నికల్లో ప్రతికూలంగా మారవ చ్చు. మరాఠాలకు 10 శాతం కోటా కల్పిస్తూ షిండే ప్రభుత్వం బిల్లు తీసుకొచ్చినప్పటికీ హైకోర్టులో పెండింగ్ లో పడటంతో మరాఠాలను ఆకర్షించాలనుకున్న వ్యూహం ఫలించలేదు. మరోవైపు ఈ బిల్లు తమకు నష్టం చేస్తుందని భావిస్తున్న ఓబీసీలు కూడా వ్యతిరేకం అయ్యారు.

# ధర తగ్గిస్తే ఊరుకోం

ధాన్యం ఆరబెట్టేందుకు మార్కెట్ యార్డుల్లో తగిన ఏర్పాట్లుచేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వడ్ల దొంగతనం జరగకుండా చూడాలని ఆదేశించారు. వడగండ్ల వానలు వచ్చినా ఇబ్బంది లేకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని, కలెక్టర్లు తమ పరిధిలోని మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని సూచించారు. కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను రాష్ట్రస్థాయిలో రోజూ పర్యవేక్షించాలని స్పష్టంచేశారు. తాగునీటి సరఫరా పర్యవేక్షణకు ఉమ్మడి జిల్లాలకు నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారులు ధాన్యం కొనుగోళ్లను కూడా పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో కొన్నిచోట్ల రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ఫిర్యాదులు, ఉద్దేశపూర్వక కథనాలు వస్తున్నాయని, అటువంటి వాటిపై వెంటనే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని ఆదేశించారు.

**వచ్చే రెండు నెలలు కీలకం :**

పట్టణాలు, గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పెరుగుతున్న ఎండల దృష్ట్యా రాబోయే రెండు నెలలు మరింత కీలకమని చెప్పారు. గత ఏడాదితో పోలిస్తే ఎకువ నీటిని సరఫరా చేస్తున్నా ప్రజల అవసరాలకు సరిపోవడం లేదని పేర్కొన్నారు. భూగర్భ జల మట్టం పడిపోవడంతో ప్రజలు నల్లా నీటిపైనే ఆధారపడుతున్నారని, అందుకే ఈ పరిస్థితి తలెత్తిందని వివరించారు. సీఎస్ సారథ్యంలో మిషన్‌భగీరథ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్తు శాఖ అధికారులు తాగునీటి సరఫరాపై రోజూ సమీక్ష జరపాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలకు నియమితులైన ప్రత్యేక అధికారులు తాగునీటి ఇబ్బందులున్న చోటికి స్వయంగా వెళ్లి పరిశీలించాలని, సమస్యను పరిష్కరించే చర్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. హైదరాబాద్‌లో తాగునీటి సరఫరాకు ఢోకా లేకుండా చూడాలని, మరింత డిమాండ్ పెరిగినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులను అప్రమత్తం చేశారు. అవసరమైతే నాగార్జునసాగర్ డెడ్‌స్టోరేజీ నుంచి నీటిని తెచ్చుకోవాలని ఆదేశించారు. సింగూర్ నుంచి నీటి సరఫరాకు సన్నద్ధంగా ఉండాలని కోరారు. కృష్ణా బేసిన్‌లో నీటి లభ్యత లేనందున ఎగువన నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తాగునీటిని తెచ్చుకునేలా కర్ణాటకతో సంప్రదింపులు జరపాలని సూచించారు. హైదరాబాద్‌లో ఇటీవల సిబ్బంది అత్యుత్సాహంతో ఒకచోట తాగునీటి సరఫరా నిలిచినట్టు సీఎం దృష్టికి వచ్చింది. ఉద్దేశపూర్వకంగా ఆటంకం కల్పించినవారిని ఉద్యోగాల నుంచి తొలగించాలని సీఎం ఆదేశించారు.

# ఆపరేషన్ చేయూత'తో సత్ఫలితాలు

**లొంగిపోయిన నలుగురు సభ్యులు**

ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి స్పందించి నలుగురు దళ సభ్యుల లొంగిపోయినట్లు చెప్పారు. చర్ల మండలం బూరుగుపాడుకి చెందిన వంజం దేవా, కరీంనగర్ జిల్లా గన్నేరువరం గ్రామానికి చెందిన కాంపెల్లి రాజ్ కుమార్‌ఏరంజిత్, చతిస్గడ్ సుకుమా జిల్లా జేగురుగొండ మండలం తిమ్మాపూర్ కు చెందిన సోడి గంగాఏఅశోక్, సుకుమా జిల్లా డోకుపాడు గ్రామానికి చెందిన కల్మ దేవే లు మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చక, అగ్ర నాయకుల వేధింపులు తట్టుకోలేక శుక్రవారం పోలీసులు ఎదుట లొంగిపోయినట్లు తెలిపారు.

**లొంగిపోయిన వారికి చెక్కుల పంపిణీ**

ఇటీవల లొంగిపోయిన దళసభ్యులు మడివి కృష్ణ, ఎర్రం పాడు గ్రామం, చర్ల మండలం (4లక్షలు), పూనెం ఆడమయ్య,అడవి రామవరం గ్రామం గుండాల మండలం (లక్ష రూపాయలు), వెట్టి బీమా,పెంటపాడు గ్రామం,చింతగుప్ప,సుకుమా లక్ష రూపాయలను జిల్లా ఎస్పీ చెక్కుల రూపంలో అందజేశారు. మావోయిస్టు పార్టీ కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. తదుపరి చర్ల పోలీస్ స్టేషన్లో కమాండ్ కంట్రోల్ ను ప్రారభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,%జ్రాఖీ% 51బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ సునీల్ కుమార్,141బెటాలియన్ %జ్రాఖీ% అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్,చర్ల సిఐ రాజు వర్మ, దుమ్ముగూడెం సీఐ అశోక్ మరియు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్,రమేష్, అశోక్ రెడ్డి,ముత్యం రమేష్ మరియు ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# కవితకు మూడు రోజుల కస్టడీకి కోర్టు అనుమతి

నిందితులు విజయ్ నాయర్‌తో పాటు పలువురితో కవిత లిక్కర్ స్కామ్‌కు స్కెచ్ వేశారని, ఇందుకోసం ఢిల్లీ, హైదరాబాద్‌లో సమావేశాలు జరిపారని పేర్కొంది. కవిత ఆడిటర్ బుచ్చిబాబు వాంగ్మూలం ప్రకారం ఎమ్మెల్సీ కవిత పాత్ర స్పష్టమమవుతోందని కోర్టుకు తెలిపింది.

100 కోట్లు సౌత్ గ్రూప్ నుంచి సమీకరించి ఆప్ నేతలకు కవిత అందించారని, కవిత సూచనతోనే మాగుంట శ్రీనివాసులు రెడ్డి రెండు దఫాలుగా రూ.25 కోట్లు అందజేశారని పేర్కొంది. నిందితుల వాట్సాప్ చాట్లు ఈ విషయాలను ధృవీకరిస్తున్నాయని స్పష్టం చేసింది. వాట్సాప్ చాట్‌లను కోర్టుకు అందజేశామని తెలిపింది. బుచ్చిబాబు స్టేట్ మెంట్ ప్రకారం కవితకు ఇండో స్పిరిట్ సంస్థలో 33 శాతం వాటా ఉందని తెలిపింది. కవిత పీఏ అశోక్ కౌశిక్ వాంగ్మూలం ప్రకారం అభిషేక్ బోయినపల్లి సూచన మేరకు భారీ మొత్తంలో డబ్బు ఆప్ నేతలకు అందించినట్టు తెలిపారు. శరత్ చంద్ర రెడ్డి జాగృతి సంస్థకు 80 లక్షల ముడుపులు చెల్లించారని, డబ్బుల కోసం శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించారని, నకిలీ ల్యాండ్ డీల్ చేయించి శరత్ చంద్రారెడ్డి నుంచి 14 కోట్లు తీసుకున్నారని సీబీఐ పేర్కొంది. శరత్ చంద్రారెడ్డి 14 కోట్లు ఇవ్వకపోతే తెలంగాణలో ఆయన అరబిందో ఫార్మా కంపనీ ఉండదని కవిత బెదిరించారని, ఈ విషయాలను చార్జిషీట్లలో పొందుపరిచామని సీబీఐ న్యాయవాది కోర్టుకు నివేదించారు.

అంతకుముందు సీబీఐ అరెస్టును సవాల్ చేస్తూ కవిత వేసిన పిటిషన్‌పై న్యాయవాది విక్రమచౌదరి తమ వాదనలు వినిపించారు. సీబీఐ కవితను అరెస్టు చేస్తున్న విషయం రాత్రి 10.30వరకు చెప్పలేదని, న్యాయ సలహా కావాలని అడిగినా పట్టించుకోకుండా అరెస్ట్ చేశారని వాదించారు. కవితకు వ్యతిరేకంగా సీబీఐ చెబుతున్న సాక్ష్యాలకు విలువలేదని, సెక్షన్ 41ను సీబీఐ దుర్వినియోగం చేస్తుందని, కవిత అరెస్టు చట్ట విరుద్ధమని, ఆమె అరెస్టు కోసం ఎలాంటి కేసు లేదని వాదించారు. అయితే కవిత అరెస్టు అప్లికేషన్‌ను సీబీఐ మా ముందు ఉంచితే మేమే అనుమతించామని, కోర్టును ప్రశ్నించేలా కౌంటర్ వేయవద్దని న్యాయమూర్తి తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న జడ్జీ తీర్పును రిజర్వ్ చేసి సాయంత్రం తీర్పు వెలువరించి కవిత కస్టడీని అనుమతించారు. కవితను కుటుంబ సభ్యులు, న్యాయవాదులు కలిసేందుకు ప్రతి రోజు సాయంత్రం 6నుంచి 7గంటల వరకు ములాఖత్ అనమతించారు.

**మరిన్ని నెలలు జైలులోనే**

లిక్కర్ కేసులో గత నెల 15న ఈడీ అధికారులు హైదరాబాద్‌లో కవితను అరెస్ట్ చేశారు. ఆమె కస్టడీని ఇప్పటికే మూడు సార్లు కోర్టు పొడిగించింది.కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 16 వ తేదీన విచారణ జరగనుంది. ఈ క్రమంలో కవితను సీబీఐ అరెస్ట్ చేయడం సంచలనంగా మారింది. సీబీఐ విచారణను సవాల్ చేస్తూ కవిత వేసిన మరో పిటిషన్ విచారణ ఈ నెల 26కు వాయిదా పడింది. కవిత ఈ కేసులో బయటకు రావాలంటే ఈడీ కేసుతో పాటు సీబీఐ కేసులోనూ బెయిల్ తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే లిక్కర్ కేసులో అరెస్టయి జైలులో ఉన్న వారికి నెలల తరబడి జైలు జీవితం అనంతరమే బెయిల్ లభించింది. ఢిల్లీ డిప్యూటీ సీఎం బెయిల్ పిటిషన్ ఈనెల 20న విచారణకు రానుంది. ఈ పరిణామాలు చూస్తుంటే ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత సుదీర్ఘ కాలం జైలులోనే ఉండాల్సిరావచ్చని నిపుణులు భావిస్తున్నారు.

**కవిత అరెస్టుకు సీబీఐకి మార్గం సుగమం చేసిన ఈడీ**

కవితను అరెస్టు చేయాలన్న సీబీఐ నిర్ణయానికి ఈడీ సహకరించిన తీరు యాదృచ్ఛికం కాకపోవచ్చని కేంద్ర దర్యాప్తు సంస్థలు పక్కాగా స్కెచ్ వేసుకునే అరెస్టు పర్వం ముగించాయని నిపుణులు చెబుతున్నారు. 41ఏ కింద సీబీఐ నోటీస్‌లు ఇచ్చినప్పటికి కవిత విచారణకు వెళ్లకపోవడం..సీబీఐ హైదరాబాద్‌కు రాలేకపోవడం వంటి పరిణామాల మధ్య ఈడీ హైదరాబాద్‌కు వచ్చి కవితను అరెస్టు చేసి హస్తినకు తరలించడం సీబీఐకి కలిసొచ్చింది. ఈడీ కేసులో తీహార్ జైలులో ఉన్న కవితను అరెస్టు చేసిన సీబీఐ మూడు రోజుల కస్టడీకి కూడా కోర్టు అనుమతి పొందడం ద్వారా కేసులో కీలక పురోగతి సాధించినట్లయ్యింది. కస్టడీ విచారణలో కవిత నుంచి సీబీఐ తనకు కావాల్సిన సమాచారం రాబట్టే అవకాశముంది. ఇందుకోసం ఇప్పటికే సేకరించిన సమాచారం..ఆధారాలు ఆమె ముందుంచి ప్రశ్నించనుంది.

నిజానికి కవితను సీబీఐ అరెస్టు చేయకుండా సీఎంగా ఉన్న సమయంలో కేసీఆర్ గట్టి ప్రయత్నమే చేశారని రాజకీయ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం పైన 2022 జులైలో ఢిల్లీ లెఫ్టినంట్ జనరల్ సీబీఐ ఎంక్వయిరీ వేయగా, ఆగస్టు 20న సీబీఐ ఢిల్లీలో మొదటి విచారణ, సోదాలు చేపట్టింది. సరిగ్గా పది రోజులకు కేసీఆర్ బాహ్య ప్రపంచానికి తెలియకుండా రాష్ట్రంలోకి సీబీఐకి అప్పటి దాకా ఉన్న సాధారణ అనుమతిని వెనక్కి తీసుకుంటు ఉత్తర్వులు జారీ చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాం దర్యాప్తు క్రమంలో ఒక వేళ సీబీఐ హైదరాబాద్‌కు వస్తే కేసీఆర్ అనుమతి లేకుండా అది ముందుకు వెళ్లే పరిస్థితి లేకుండా చేశారు. కేసీఆర్ సీబీఐకి రాష్ట్రంలోకి రాకుండా ఇచ్చిన ఉత్తర్వులు కూడా ఫామ్‌హౌస్ ఎమ్మెల్యేల కొనుగోలు అంశం హైకోర్టుకు వచ్చినప్పుడు అక్టోబర్ 30న బయట పడింది. సీబీఐకి తెలంగాణ రాష్ట్రంలో సాధారణ అనుమతి రద్దు చేసిన నేపథ్యంలో కవితను అరెస్టు చేసి విచారించే పని ఆలస్యమైనప్పటికి.. ఈడీ అరెస్టు చేసి ఆమెను ఢిల్లీకి తరలించడంతో సీబీఐ తన పని దిగ్విజయంగా పూర్తి చేసుకుని చట్టాల ఆటలో పైచేయి సాధించింది. అయితే తెలంగాణ రాష్ట్రంలోకి సీబీఐకి సాధారణ అనుమతి రద్దు చేస్తు కేసీఆర్ తీసుకున్న ఉత్తర్వులను సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రద్దు చేయకపోవడం ఈ వ్యవహారంలో మరో ఆసక్తికర పరిణామం.

# డిపాజిట్ల కోసం బ్యాంకుల వేట!

**-ఈక్విటీ ఫండ్లవైపు చూస్తున్న మదుపరులు**



న్యూఢిల్లీ: 2023-24 ఆర్థిక సంవత్సరంలో డిపాజిట్లను ఆకర్షించేందుకు భారతదేశంలోని బ్యాంకులు కష్టపడుతున్నాయి. ప్రస్తుతం రిజర్వ్ బ్యాంక్ వెల్లడించిన వివరాల ప్రకారం భారతీయ బ్యాంకుల క్రెడిట్-డిపాజిట్ల నిష్పత్తి 80 శాతంగా ఉంది.నోట్ల రద్దు తరువాత బ్యాంకు లావాదేవీలపై భారతీయుల్లో తీవ్ర అసంతృప్తి మొదలైంది. వేల కోట్ల రుణాలు బడాబాబులు, కార్పొరేట్లు ఎగవేయడం, ఆ భారాన్నంతా బ్యాంకులు రకరకాల ఛార్జీలు, నిబంధనల పేరుతో వినియోగదారులపై మోపడంతో బ్యాంకు వ్యవహారాలపై కస్టమర్లకు ఆసక్తి తగ్గుతోంది. దీంతో వారంతా తమ డబ్బును డిపాజిట్లు చేయడం కంటే అధిక రాబడినిచ్చే ఈక్విటీ లింక్డ్ ప్రొడక్టులపై పెడుతున్నారు. దీంతో బ్యాంకుల్లో తక్కువ డబ్బును మాత్రమే డిపాజిట్ చేస్తున్నారు. దీంతో బ్యాంకు డిపాజిట్లు తగ్గిపోయే రుణాలు ఇవ్వడం బ్యాంకులకు సమస్యగా మారుతోంది. గత ఆర్థిక సంవత్సరంలో, బ్యాంకులు ఎక్కువ డిపాజిట్లను ఆకర్షించడానికి డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచాయి. కానీ ఖాతాదారులు దీనికి పెద్దగా ప్రభావితం కాలేదన్నది స్పష్టమవుతోంది. 2024 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు క్రెడిట్ వృద్ధిరేటు, డిపాజిట్ వృద్ధిరేటును అధిగమించింది. 13.5 శాతం వృద్ధితో బ్యాంకు డిపాజిట్లు రూ. 204.8 ట్రిలియన్లకు చేరుకోగా, మార్చి 2022 నాటికి ఆహారేతర క్రెడిట్ 20.2 శాతం పెరిగి రూ. 164.1 ట్రిలియన్లకు చేరుకుంది. 2023 ఆర్థిక సంవత్సరంలో, డిపాజిట్లు 9.6శాతం పెరగ్గా, క్రెడిట్ రేటు 15.4 శాతం పెరిగింది.

# ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న బీజేపి జిల్లా అధ్యక్షులు



**అక్షర విజేత కాగజనగర్ ప్రతినిధి :**
ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్తమంలో కొమురంభీం జిల్లా బీజేపి అధ్యక్షులు డా. కొత్తపల్లి శ్రీనివాస్, డా కొత్తపల్లి అనిత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం కాగజ్నగర్ మండలంఅందవెల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అదిలాబాద్ నుండి విచ్చేసిన మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ యోగానంద సరస్వతిని సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

# తెలంగాణ రాష్ట్ర హరితహార పథకా మొక్కలు అగ్నికి ఆహుతి

**-మండల అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల హరితహారం మొక్కలు కాలిపోతున్నాయి**

**అక్షరవిజేత చిన్నంబావి :**



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలో హరితహార పథకాల మొక్కలు అగ్నికి ఆహుతి అవుతున్న ప్రేక్షక పాత్ర పోషిస్తున్న మండల అదికారులు. ప్రభుత్వం హరితహార పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి గ్రామస్థాయిలో నర్సరీలను ఏర్పాటు చేసి రకరకాల మొక్కలను పెంచి వర్షాకాలం ఆరంభంలో రోడ్ల వెంట,కాలువల వెంట,చెరువుల వెంట,ఉపాధి హామీ పథకంలో భాగంగా కోట్లాది రూపాయలను ఖర్చుపెట్టి ప్రతి గ్రామానికి ఇన్ని చెట్లు నాటాలని టార్గెట్ పెట్టి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చెట్లను పెంచడం జరుగుతుంది.గ్రామాలలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్, ఏపీవో, ఎంపీడీవో, ప్రతిరోజు గ్రామల లోని హరితహారం మొక్కల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఎక్కడో ఒకచోట ప్రతిరోజు మండలంలోని వివిధ రోడ్ల వెంబడి మొక్కలు కాలిపోతున్నాయి. కాలిపోయిన మొక్కలకు పాదులు చేసి నీళ్లు పోయడం లేదు మరల తిరిగి మొక్కలు నాటడం లేదు.పట్టించుకుంటున పాపాన పోలేదు మాకు ఏమి సంబంధం లేదన్నట్లు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు అధికారులు.ప్రతి మనిషి ఒక చెట్టు నాటండి పర్యావరణాన్ని కాపాడండి.చెట్లు నాటుతే క్షేమం చెట్లు లేకుంటే క్షామం.ఇలాంటి ఎన్నో సూక్తులతో గ్రామాలలో ప్రజలను చైతన్యం చేనస్తూ వన సంరక్షణను కాపాడు కుంటామంటూ ప్రతిజ్ఞలు చేయించి నేడేమో పచ్చని చెట్లు అగ్నికి ఆహుతి అవుతుంటే ఎందుకు ఈ మౌనం ఎవరిదీ పాపం. పచ్చని చెట్లకు పాపమా లేక హరితహారనికి శాపమా రోజుకు ఒక రోడ్డు వెంట పచ్చని చెట్లు అగ్నికి ఆహుతి అవుతుంటే సంబంధిత అధికారులు పచ్చనిచెట్లను ఏ విధంగా కాపడలన్న ఆలోచనలు వ్యూహాలు ఎందుకు అమలు చేస్తేలేరు మన ముందు అగ్నికి ఆహుతై తగలబడి పోతుంటే మన అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు తప్ప నాటిన ప్రతి మొక్కను బతికించుకుందాం అనే ఆలోచన అధికారులలోన రావడం లేదు.ప్రతి ఒక్కరు ఒకసారి ఆలోచించండి.చిన్నంబావి మండలం లోని ప్రతి గ్రామంలోని ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

# ప్రైవేట్ నర్సింగ్ హోమ్ ప్రసూతి గదులు సీజ్

**-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుమన్ మోహన్ రావు**




**అక్షరవిజేత, సిరిసిల్ల బ్యూరో :**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న 3 ప్రైవేట్ నర్సింగ్ హోమ్ ప్రసూతి గదులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీజ్ చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుమన్ మోహన్ రావు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2023-24 సంవత్సరంలో 100% ప్రసవాలు సిజేరియన్ ఆపరేషన్ల ద్వారా మాత్రమే నిర్వహించిన 3 ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లేబర్ రూం లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సీజ్ చేశారు. 2023-24 సంవత్సరంలో 100% సీజేరియన్ ఆపరేషన్ల ద్వారా మాత్రమే ప్రసవాలు నిర్వహించిన ప్రైవేటు నర్సింగ్ హోమ్ లను సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని, వారి ఆదేశాల ప్రకారం లివేములవాడ లోని అమృత నర్సింగ్ హోమ్, వాసుదేవ ఆసుపత్రి, సిరిసిల్లలోని సరయు ఆసుపత్రులలో ప్రసూతి గదులను సీజ్ చేశామని అన్నారు . ఆస్పత్రి యాజమాన్యానికి నోటీసులు జారీ చేశామని, ప్రభుత్వం నుండి తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఈ ఆసుపత్రులలో ఎటువంటి ప్రసవాలు నిర్వహించడానికి వీలులేదని, సదరు ఆసుపత్రులలో ప్రసవాలు జరగవని వైద్యరోగ్య శాఖ అధికారి ఒక ప్రకటన లో తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృత వాహనాల తనిఖీలు




**అక్షర విజేత సిద్దిపేట :**
రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహనాల తనిఖీలలో భాగంగా 1,10,000 రూపాయలు పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహణ గురించి, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేల కంటే ఎక్కువ డబ్బులు వెంట తీసుకుని వెళ్లకూడదని సూచించారు. ఎవరైనా అత్యవసరంగా డబ్బులు తీసుకొని వెళితే సంబంధిత ఆధారాలు తప్పకుండా వెంబడి ఉంచుకోవాలని సూచించారు. వాహనాల తనిఖీ నిర్వహించేటప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాహనదారులు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. ఓటర్లను ప్రభావితం చేయకుండా డబ్బులు, ఇతర గిఫ్ట్ ఆర్టికల్స్, లిక్కర్ అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# కళాకారులకు ప్రశంస పత్రలు అందజేత



**అక్షర విజేత: చిగురుమామిడి :**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లోని కొండాపూర్ గ్రామంలో గత రెండు రోజులుగా గ్రామ కళాకారులచే శ్రీరేణుక ఎల్లమ్మ చరిత్ర నాటక ప్రదర్శన కార్యక్రమాన్నీ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వంగ సుధాకర్,ప్రధాన కార్యదర్శి అలువేలి సమ్మిరెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాటక ప్రదర్శన లో పాల్గొన్న కళాకారులందరికీ జిల్లా కమిటీ తరపున ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లా ముఖ్య బాధ్యులకు కొండాపూర్ గ్రామ కళాకారులచే చిరు సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో చిగురుమామిడి కళాకారుల కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి చందబోయిన పరశురాములు,జిల్లా డైరెక్టర్ మాడ రాజిరెడ్డి,మండల కోశాధికారి బింగి లక్ష్మీనారాయణ, కార్యదర్శులు కుతాడి కొమురయ్య,మల్లం బాలయ్య కళాకారులు సంపత్, శంకర్, మల్లేశం, చంద్రారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, కొమురయ్య, రాజయ్య, జనార్ధన్, పోచయ్య, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు

# కండువా మారిన మాఫియా మారడం లేదు.!

**-మట్టి మాఫియా.. గుట్టలను మాయం చేస్తుంది.!**
**-అక్రమంగా సాగుతున్న తవ్వకాలు**
**-చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు**
**-కలెక్టర్ స్పందించాలి**
**-సిపిఐ గోపాలకృష్ణ అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్ డిమాండ్.**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :**



జిల్లాలో మట్టి.ఇసుక అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది.వారి ఆగడాలు'మూడు ట్రాక్టర్లు.. ఆరు టిప్పర్లు' అన్న చందంగా మట్టి. ఇసుక కట్టెల అక్రమ దందా జిల్లాలో పెద్ద ఎత్తున సాగుతోంది. సిపిఐ గోపాలకృష్ణ.ఐక్య వేదిక సతీష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి జిల్లాల్లో ఇసుక మట్టి చెట్లు యథేచ్ఛగా సాగుతున్నాయి. పెద్ద ఎత్తున మాఫియా జరుగుతున్నా పాలకులు అధికారులు మాత్రం తమ దృష్టికి రాలేదంటూ సాకులు చెబుతూ తప్పించు కుంటున్నారు మట్టి, గుట్టలకు గుట్టలు మాయమవుతున్నాయి.ఇసుక మట్టి చెట్టును నరికినా పట్టించుకునే నాధుడు లేడు. ఇసుక మట్టి చెట్ల కట్టెలు మూడు మాఫియాతో పకృతి వినాశనానికి దారితీస్తుందని పట్టించుకునే నాధుడే లేడని అధికారులు కూడా ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వంలో ఉంది వారు చెప్పినట్లుగానే పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మాఫియా లో ఉండేవారు ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వంలో చేరి ఇదే చగా మాఫియా కొనసాగు తున్నాయని ఆవేదన చేశారు మాఫియా దందాలు చేసేవారు పార్టీ కండువాలు మార్చి అలాగే మాఫియా కొనసాగిస్తున్నారని. అధికారులు పాలకవర్గం చూసి చూడనట్లు వ్యవహరిస్తుందని అన్నారు 974 సర్వే నెంబర్లు లో సుమారు వెయ్యి నుంచి 1500 వరకు తవ్వి ప్లాట్ వేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఏకంగా పాలకవర్గం అధికారులు కుమ్మక్కై మబ్బు గుట్ట ప్రాంతాన్ని కనుమరుగు చేస్తున్నారని అన్నారుఈ విషయంపై వనపర్తి స్థానిక ఎమ్మార్వో అని ఎవరైనా కోరగా అది ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ ఇచ్చామని చెప్పారని అన్నారు వారికి 471 సర్వే నెంబర్లు కేటాయించారు కదా అని అడగగా ఆ విషయంపై నాకు తెలియదు అని ఎమ్మార్వో గారు సమాధానం ఇచ్చారని అన్నారు మైనింగ్ అధికారులను తెలుసుకోమని ఇచ్చారు మైనింగ్ అధికారులకు ఎమ్మార్వోకు కమ్యూనికేషన్ లేక జిల్లాలో విచ్చలవిడిగా కొనసాగుతుందని అన్నారుతక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి పరిశీలించి సరైన చర్యలు తీసుకోవాలని ప్రజల సొమ్మును కాపాడాలని ఐక్యవేదిక సిపిఐ పార్టీ అన్నారు ఈ కార్యక్రమంలో శివ రమేష్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షుడు

**-గోలేటి గ్రామ బీఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షుడు సాంబా గౌడ్**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :**
రెబ్బెన మండలం గోలేటి గ్రామ బీఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షుడు సాంబా గౌడ్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం విశ్వప్రసాద్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు కార్యక్రమంలో లావుడి రమేష్ మండల అధ్యక్షుడు, ప్రకాష్ రావు పల్లాస్ దుర్గం రవీందర్ గోలెం గట్టయ్య, సాయి సోగాల వమాన్ ఉన్నారు .

# యశోద హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స అందుబాటులోకి

**-ఓపెన్ హార్ట్ అవసరం లేకుండా**
**-మీడియా సమావేశంలో డాక్టర్ గోపి కృష్ణ వెల్లడి**




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
ఐవిఎల్, ఐవియుఎస్ అనే కొత్త పద్దతి సహకారంతో నిజామాబాద్ కు చెందిన పేషెంట్ కు అరుదైన శస్త్ర చికిత్స అందించామని యశోద హాస్పిటల్ డాక్టర్ గోపి కృష్ణ అన్నారు. శుక్రవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నేను నిజామాబాద్ లో గుండె వైద్య నిపుణులుగా ఎన్నో సేవలు అందించామని, ప్రస్తుతం హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్, హైటెక్ సిటీ సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి మండలం, దమ్మన్నపేట్, అమీర్ నగర్ గ్రామానికి చెందిన గుగులావత్ నందు వయస్సు (49) అనే పేషెంట్ కు గత 10 సంవత్సరాల క్రిందట గుండెలో కవాటాలు మూసుకొనిపోగ, హైదరాబాద్ లో బైపాస్ ఆపరేషన్ చేసి మైట్రల్ వాల్ ను అమర్చారని, ప్రస్తుతం మళ్ళీ నందు అనే పేషెంట్ కు చాతి నొప్పి, ఆయసం, గుండెదడ కలగడం వలన తిరిగి వైద్యులను సంప్రదించగా గుండెలో ఇంతకుముందు అమర్చిన. గ్రాఫ్ట్ లు మూసుకుపోవడం ప్రధాన గుండె రక్తనాళం కూడ మూసుకుపోయినట్లు గుర్తించామన్నారు. చాలా మంది డాక్టర్లను సంప్రదించినా మళ్ళీ ఓపెన్ హార్ట్ ఆపరేషన్ అవసరం అని చెప్పగా, నందు అనే పేషెంట్ యశోద హాస్పిటల్, హైటెక్ సిటీ నందు సంప్రదించారని, అక్కడ సేవకు అందిస్తున్న నన్ను సంప్రదించగా అతనికి యశోద హాస్పిటల్, హైటెక్ సిటి బ్రాంచీలో ఓపెన్ హార్ట్ ఆపరేషన్ అవసరం లేకుండా ఎల్ ఏం సి ఏ స్టంట్ ను ఐ వి ఎల్ , ఐ వి యు ఎస్ సహాకారంతో అమర్చామని అన్నారు.ఈ మీడియా సమావేశంలో సిబ్బంది రాజీ రెడ్డి, మధు పాల్గొన్నారు.

# సానుకూల దృక్పథంతో మానసిక ఆరోగ్యం సాధ్యం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**




సానుకూల దృక్పథంతో మానసిక ఆరోగ్యం సాధ్యమని యాన్ సి డి జిల్లా కోఆర్డినేటర్, జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు పేరుకున్నారు. శుక్రవారం ఆర్మూర్ లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ నందు మానసిక అసా%శీ%క్రమిక వ్యాధుల నియంత్రణ విభాగం నుండి ఆరోగ్యం పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ విద్యార్థి దశ నుండే అనేక రకాలైన మానసిక ఒత్తిడి లకు గురవుతున్నారని, మానసిక ఒత్తిడి నాలుగు రకాలుగా ఉంటుందని అన్నారు ముఖ్యంగా పరీక్షల సమయంలో కలిగేమానసిక ఒత్తిడి మరింత ఎక్కువ అవుతున్నదని, ఆందోళన ,భయం, కోపం, గుండె దడ, శరీరానికి చెమటలు పట్టడం, కాళ్లు చేతులు వనకడం, ఇలాంటి లక్షణాలు తరచుగా కనిపిస్తూ, ఆ సమయంలో తీసుకునే నిర్ణయాలు ఇటు శారీరక మానసిక ఆరోగ్యం పై దుష్ప్రభావాలను కలిగించి వ్యాధిగ్రస్తులవుతున్నారని అన్నరు. ఈ సమయంలో మానసికంగా బలహీనులు అయిన కొందరు క్షణిక ఆవేశంలో ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని తెలియజేశారు. కాబట్టి సానుకూల దృక్పథంతో, చక్కని ప్రణాళికతో మానసిక ధైర్యంతో ప్రతిరోజు చదువుకుంటూ , తనపై తనకు నమ్మకాన్ని పెంచుకున్నప్పుడే మనసిక ఒత్తిడికి గురి కాకుండా వారు అనుకున్న లక్ష్యాన్ని చేరుతారని తెలిపారు. మానసిక ఒత్తిడి కలిగినప్పుడు శారీరక వ్యాయామం, ఆటలు, మెడిటేషన్ చేస్తూ మనసికంగా ప్రశాంతతను పొందాలన్నారు. అదేవిధంగా చక్కని పోషకాహారము, సరిపడా నిద్ర,వ్యక్తిగత దుర అలవాట్లకు, లోను కాకుండా ఉండాలని, సానుకూల దుర్గ దృక్పథంతో అన్ని రకాల నైపుణ్యాలను నేర్చుకోవాలని తెలియరు. చరవాణిని సాధ్య మైనంతవరకు తగ్గించడం మేలు అన్నారు. రక్తహీనత, పోషకాలలోప వ్యాధులు రాకుండా జాగ్రత్త పడుతూ,ఫాస్ట్ అండ్ ప్యాకేజ్డ్ ఫుడ్స్, రోడ్లపై అమ్మే చిరుదిళ్లకు, నాణ్యతలేని ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వైస్ ప్రిన్సిపల్ భువనేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ ఆనంద్, ఉపాధ్యాయునిలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నేడే రెబ్బెనకు రానున్న మంత్రి సీతక్క



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :**
తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క శనివారం రెబ్బెన మండలానికి రానున్నారని కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని వారు ప్రారంభిస్తారని అనంతరం గంగాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర్ల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత, మధిర :**
మధిర మండలం సిరిపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. కంభంపాటి సునందరావు, జ్యోతి కుమారుడు కంభంపాటి గురుమూర్తి, నీఖిత ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య, మండల నాయకులు కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యంబాబు, నిడమనూరు వంశీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాణావత్ రమణ నాయక్, బాధా కృష్ణారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కనకపుడి బార్ వెంకటేశ్వర్లు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య, కోట దేవిడ్, అంబర్పేట రామారావు, మైలవరం చక్రి, ఓబుల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

## రెండు సెల్ ఫోన్ ల అప్పగింత



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :**
కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలం నామనగర్ గ్రామానికి చెందిన సిండే శ్రీను, రాస్పల్లికి చెందిన గుడిసెల వరుణ్ మొబైల్ ఫోన్ లు పోవడంతో ఈస్గాం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఎస్ఐ రమన్ కుమార్ సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి శుక్రవారం బాధితులకు అప్పగించారు. ఎస్ఐ మాట్లాడుతూ మొబైల్ పోయినా లేదా దొంగిలించబడినా వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రేస్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు

## చప్రాలలో హనుమాన్ స్వాముల ప్రత్యేక పూజలు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :**
కొమురంభీం జిల్లా కౌటాల మండలం తుమిడి హెట్టి సరిహద్దు ప్రాంతంలో ప్రాణహిత నది ఒడ్డున కార్తిక్ స్వామి మహారాజ్ సమాధి హనుమాన్ మందిరాన్ని చింతలమానెపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన 20మంది యువకులు హనుమాన్ మాల ధారణతో దర్శించుకొని ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు. 22 సం. లుగా మాల ధారణ చేస్తున్న గుర్లే శ్రీనివాన్ స్వామి మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని స్వామిని వేడుకున్నమని అన్నారు

## డిప్యూటీ సీఎంను ప్రగతిభవన్ లో కలిసిన నాయి బ్రాహ్మణ సంఘం



**అక్షర విజేత, మధిర :**
తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నీ ప్రగతి భవన్ లో కలిసి నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ మరియు నాయి బ్రాహ్మణ సమస్యలపై వారితో చర్చించడం జరిగింది వారు సానుకూలంగా స్పందించారు ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవ కాంగ్రెస్ అనుబంధ సంఘం పాల్గొనడం జరిగింది .

## దుద్దెడ నల్లచెరువు ప్రాంతంలో ఏడు నెమళ్లు మృతి



**అక్షర విజేత కొండపాక :**
కొండపాక మండలం దుద్దెడ నల్లచెరువు ప్రాంతంలో ఏడు నెమళు మృతి చెందాయి. శుక్రవారం ఓ రైతు పశువుల కు నీరు తాగించడానికి వెళ్లిన రైతుకు నెమలిలో కింద పడిపోయి ఉన్నది చూసి ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే ఫారెస్ట్ బీట్ అధికారి చందు సంఘటన స్థలానికి చేరుకున్నాడు. అప్పటికే ఆరు మృతిచెందగా ఒకటి తీవ్ర అస్వస్థతతో ఉంది. దానిని వెంటనే దుద్దెడ వెటర్నరీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేసిన కొద్దిసేపటికి మృతి చెందింది. విష గుళికలు తినడం వల్లనే చనిపోయి ఉంటాయని ఉంటాయని భావిస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు పంచనామ నిర్వహించి చనిపోయిన నెమళ్లను అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి ఖననం చేశారు.

## ఆరు గ్యారంటీలు అమలులో విఫలం

**-కొట్టాల యాదగిరి**



**అక్షర విజేత కొండపాక :**
కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి నమ్మబలికి నయవంచన చేసిందని బిఆర్ఎస్ నాయకుడు, లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ట్రస్ట్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి అన్నారు. కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం సీనియర్ జర్నలిస్టులతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో అభివృద్ధి మరిచి ప్రతిపక్ష నాయకులపై దుమ్మెత్తి పోయడానికి సరిపోయిందని పేర్కొన్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఎలాంటి అభివృద్ధి చేపట్టకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీలు అమలులో విఫలమయ్యారన్నారు. రైతు రుణమాఫీ, రైతు బంధు, ఆసరా పింఛన్ ఇలాంటివి ఏవి అందలేదని పేర్కొన్నాడు. ప్రజలకు ఆశ చూపి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వంపై ప్రజలకు అప్పుడే విసుగు వచ్చిందన్నారు. కాంగ్రెస్ రాగానే కరువు విలయతాండవం చేస్తుందని తెలిపాడు. పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు జిక్రరాజు చింతల యాదగిరి సున్నం భాస్కర్ మల్లికార్జున్ భాస్కర్ అజయ్ స్వామి నాగరాజు చందు తదితరులు ఉన్నారు.

### హనుమాన్ విగ్రహ ప్రతిస్థాపన పూజ కార్యక్రమంలో అదిలాబాదు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణక్క



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :**
ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని సాలెవాడ బి గ్రామం లో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమనికి హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క

## బాలల కథా సంకలనానికి పాఠశాల విద్యార్థిని కథ ఎంపిక

**అక్షర విజేత కొండపాక :**



కొండపాక మండలం సిరిసినగండ్ల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎర్ర శ్రావణి రాసిన ఈర్ష్య అనే కథ బాలల కథా సంకలనానికి ఎంపికైంది. తెలంగాణ సారస్వత పరిషత్తు బాలల కథా సంకలనం కోసం విద్యార్థుల నుంచి కథలను ఆహ్వానించింది . అందులో పాల్గొన్న శ్రావణి రాసిన కథ ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెద్దివిఠల్ తెలిపాడు. కథలు రాయడానికి ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయుడు మహేందర్ రెడ్డి ఇతర ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థినిని పాఠశాల హెచ్ఎం అభినందించాడు.

## భారతీయ జనతా పార్టీపట్టణ మహిళా అధ్యక్షులుగా మల్యాల పార్వతి ఎన్నుకున్నారు



**అక్షర విజేత మందమర్రి :**
మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్ .మరియు మంచిర్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు జోగుల శ్రీదేవి ఆధ్వర్యంలో మందమరి పట్టణానికి చెందిన పలువురు మహిళలు బిజెపిలో చేరిక మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఏరబెల్లి రఘునాథ్ .మంద మర్రి పట్టణానికి చెందిన మహిళలకు పార్టీ కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది, అనంతరము మందమరి పట్టణ మహిళా అధ్యక్షురాలుగా మల్యాల పార్వతి .నియమించడం జరిగినది, పార్టీలో చేరిన వారు దూట పుష్పలత, భీమనవేని రాజేశ్వరి, మార్త రమణి రావు, నక్క కావ్య, జ్యోతి ,ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి, ఉపాధ్యక్షులు తుపాకుల శ్రీనివాన్ మరియు బిజెపి నాయకులు.పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ రాంబాబు



**అక్షర విజేత మల్యాల కొండగట్టు :**
మల్యాల మండలం రామన్నపేట గ్రామం లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ వి.రాంబాబు పరిశీలించారు.నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు.రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని మరియు ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందువల్ల కొనుగోలు కేంద్రాల వద్ద నీటి సౌకర్యం మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై డిటి శ్రీనివాస్,సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ స్వామి మరియు సంబంధిత సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల రోడ్ షో

**-పార్లమెంట్ అభ్యర్థి మల్లురవి, కల్వకుర్తి శాసనసభ్యులు నారాయణరెడ్డి**
**-చారకొండ మండలం జూపల్లి లో**
**-మాజీ మండల ఉపాధ్యక్షుడు సాంబయ్య గౌడ్**

**అక్షరవిజేత, చారకొండ:**
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈరోజు 13 శనివారం రోజున నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని కల్వకుర్తి నియోజకవర్గంలో అన్ని మండలాలతో పాటు చారకొండ మండలం జూపల్లి గ్రామంలో ఉదయం 8గంటలకు రోడ్ షో మీటింగుకు జూపల్లి, జెపల్లి,గోకారం,ఎర్రవల్లి,చంద్రాయన్ పల్లి,అప్పారెడ్డిపల్లి గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు హాజరుకావాలని వెల్దండ మండల మాజీ ఉపాధ్యక్షుడు సాంబయ్య గౌడ్ కోరారు.ఈ రోడ్ షో కార్యక్రమానికి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి,నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ,చల్లానర్సింహ రెడ్డి,చిత్తరంజన్ దాస్,కల్వకుర్తి అసెంబ్లీ ఇంచార్జి ఇందిరా శోభన్,కాంగ్రెస్ పార్టీ అన్ని మండలాల అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాజరవుతున్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని సన్మానించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ని నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్న ఆదిత్య రెడ్డి



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :**
వనపర్తి జిల్లా కేంద్రంలో ఫంక్షన్ హాల్లో శుక్రవారం పుట్టు చీర కార్యక్రమం నిర్వహించిన బుజల శ్వేత – రవి కుమార్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు హరిబాబు ఆహ్వానం మేరకు పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఏ ఐ పి సి కోఆర్డినేటర్ వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారపాకుల వెంకట్రాములు యాదవ్ వనపర్తి మండల అధ్యక్షులు వెంకట్ నారాయణ, జగదీశ్వర్ రెడ్డి రాంపురం సహదేవుడు, తోమలపల్లి కృపాకర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, నరేందర్, ఈశ్వర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,పాతపల్లి శేఖర్,చిన్నమర్ రాజు, వనపర్తి నాయకులు రామేశ్వర్ రెడ్డి,అక్షయ్ కుమార్,దివాకర్ యాదవ్,జిల్లెల్ల ప్రవీణ్ కుమార్, దిలీప్ కుమార్, రాజు నాయక్ కృష్ణయ్య,యాదవ్,రోహిత్,గడ్డం వినోద్, ఎంఐఎం నాయకులు హారీప్,సూరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత టీకాలు



**అక్షర విజేత, మాక్లూర్ :**
మాక్లూర్ మండలంలోని గుంజిలి గ్రామంలో శుక్రవారం పశువులకు ఉచిత టీకాలను వేశారు.పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వైద్యులు కిరణ్ దేశ్ పాండే గాలికుంటు టీకాలు పశువులకు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ ప్రస్తుతం పశువుల్లో ఈ గాలికుంటు వ్యాధి లక్షణాలు అధికంగా కనిపిస్తున్నాయని గుర్తుచేశారు.వ్యాధిని నిరోధించేందుకు ప్రభుత్వం అందించే ఈ ఉచిత టీకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. టీకాల కార్యక్రమాన్ని ఎంపిడివో క్రాంతి పరిశీలించారు.సిబ్బంది వినీత, శ్రీనివాన్, జైల్ సింగ్ ,సుధీర్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై చేరిన కార్యకర్తలు

**అక్షర విజేత కొండపాక :**
గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కొండపాక మండలానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు వాసరి లింగారం సమక్షంలో చేరడం జరిగింది . పెద్దంకుల శ్రీకాంత్ అడ్వకేట్ %వీ%.బ్రహ్మచారీ ఫోటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల స్వామి చరణ్,రామకృష్ణ సందీప్ నవీన్ సంతోష్ రాజు రజనీకాంత్ రాజు నందు శివ అఖిల్ మహేష్ పవన్ విజయ్ ప్రభాకర్. రమేష్ మరియు సుమారుగా 30 మంది సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో జాయిన్ అవ్వడం జరిగినది కార్యక్రమం ఇట్టి కార్యక్రమం మండల అధ్యక్షుడు లింగరావు గ్రామ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్ కొండపాక మండలం %ంష% సెల్ అధ్యక్షులు కొమ్ము మల్లికార్జున మాదిగ



కోఆర్డినేటర్ పంజా చిరంజీవి యాదవ్ కొండపాక మాడల్ సోషల్ మీడియా ఇంచార్జ్ మెరుగు ప్రభాస్,గ్రామ అధ్యక్షుడు పంజా అఖిల్ యాదవ్ బూరుగుల కనకరావు బూరుగుల రాజు మిద్దె సూరి మిద్దె సెంబయ్య నర్సింలు శేఖర్ మగ్దూం సతీష్ బూర్గుల శ్రీను ఈ యొక్క కార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు .

# వడ్డీ వ్యాపారుల,జీరో ఫైనాన్సుల పై పోలీసులు దాడులు



**అక్షర విజేత పిట్లం :**
కామారెడ్డి జిల్లా జూక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రంలో నీ పిట్లం గ్రామంలో శుక్రవారం ఎస్సై నీరేశ్ ఆధ్వర్యంలో పోలీసులు వడ్డీ వ్యాపారులపై, ఫైనాన్సుల పై దాడులు నిర్వహించారు. దాడులలో రిజిస్టర్లు, ఖాతా బుక్కులు, చెక్కులు,పట్టా పాస్ బుక్కులు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు,పరిశీలించారు. పలు వడ్డీ వ్యాపారుల నుండి పలు రిజిస్టర్లను, ఖాతాబుక్కులను స్వాదినం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అనుమతులు లేకుండ వడ్డీ వ్యాపారం చేస్తు, అధిక వడ్డీ వసూలు చేస్తూ ప్రజలను పట్టిపీడిస్తున్నా ఫైనాన్సులు నడపరాదన్నారు. వడ్డీలకు డబ్బులు ఇచ్చి వడ్డీతో సహా అసలు చెల్లించాలని ప్రజలకు పీడిస్తే చర్యలు తప్పవు అన్నారు. ఎవరైనా సరే నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని పిట్లం ఎస్సై నీరేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సాయ గౌడ్ ,బుచ్చయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సమాజ్ పార్టీ పట్టణ ఇంచార్జ్ నియామకం



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి :**
బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల పట్టణ ఇంచార్జ్ గా చంద్రగిరి శంకర్ ను నియమించినట్లు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్నంది రమేష్ చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులుగా నరేందర్ లు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రగిరి శంకర్ మాట్లాడుతూ. బీఎస్పీ పార్టీని బలోపేతం చేస్తానని, మహనీయుల ఆశయాల కోసం పని చేస్తానని ఆయన తెలిపారు. బీఎస్పి పెద్దపల్లి పార్లమెంట్ ఇన్చార్జి కాదాసి రవీందర్, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దుగుట రాజ్ కుమార్,బుద్ధి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :**
కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్ డీఎస్పీ పి. సదయ్య, వాంకిడి సీఐ బి. శ్రీనివాస్, ఎస్ఐ కేరమేరి ఎస్ఐ గుంపుల విజయ్, సాయుధ బలగాలతో కలిసి శుక్రవారం కేరామేరి మండలం లోని గౌరి బోలాపటార్ అంతపూర్ ముకధంగూడ పరంధేలి గ్రామాలలోని గల మహారాష్ట్ర సరిహద్దు పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న ఎంపీ ఎలక్షన్లను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు

# పార్లమెంట్ ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్ :**
దేవరకొండ నియోజక వర్గంలోని చందంపేట, పిఏ పల్లి కొండమల్లెపల్లి మండలాల మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు,నాయకులు, కార్యకర్తలు దాదాపుగా 1500 మంది బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నా సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ కుటుంబంలోకి సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి జానా రెడ్డి ,దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్,నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి,అనంతరం కాంగ్రెస్ పార్టీ అందిస్తున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా ప్రచారం చేసి నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని ఎమ్మెల్యే అన్నారు

# దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశం



**అక్షరవిజేత,దేవరకొండ :**
ఈనెల 13వ తేదీ శనివారం సమయంసాయంత్రం 03:30 నిమిషాలకు వేదిక:దేవరకొండ పట్టణంలోని సాయి శివ గార్డెన్ నందు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి భారీ నీటి పారుదల శాఖ మంత్ర కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రోడ్డు భవనాల శాఖ మంత్రి కుందూరు జానా రెడ్డి మాజీ మంత్రి నేనావత్ బాలు నాయక్ ఎమ్మెల్యే దేవరకొండ కుందూరు రఘువీర్ రెడ్డి నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేతావత్ శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులువిచ్చేస్తున్నారు. కావున డిండి మండలం లో ప్రజాప్రతినిధులు, పిఎసిఎస్ చైర్మన్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ ఎంపిపిలు,వైస్ పిఎ సిఎస్ చైర్మన్లు, ఎంపీటీలు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పచులు, మాజీ వార్డ్ మెంబర్లు, కోఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా సంఘం అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, అందరూ అధిక సంఖ్యలో సకాలంలో పాల్గొని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ను అత్యధిక మెజారిటీ తో గెలిపించడానికి నిర్వహించే సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయగలరు కోరారు.

# అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఎనిమిది ట్రాక్టర్ లు పట్టి వేత

**-కేసునమోదు చేసిన ఎస్ ఐ. వెంకటేష్**



**అక్షర విజేత అలంపూర్ :**
ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఎనిమిది ట్రాక్టర్లను ఇటిక్యాల పోలీసులు గురువారం అర్ధరాత్రి పట్టుకున్నారు. ఇటిక్యాల ఎస్ ఐ వెంకటేష్ కథనం మేరకు పెద్దదిన్నె గ్రామానికి చెందిన ఎనిమిది ట్రాక్టర్ లు పెద్దదిన్నె, ఉదండాపూర్ గ్రామాల శివారులో ప్రభుత్వం తవ్విన కాలువ మట్టిని గత కొద్ది రోజులనుండి గుట్టు చప్పుడు కాకుండ ఏదేచ్చేగా మధ్య రాత్రుల్లో మట్టి కొట్టుతుండడం జరుగుతుందని విశ్వాసనీయ సమాచార మేరకు శుక్రవారం రెండు గంటల మధ్య రాత్రి అక్రమంగా మట్టి తరలిస్తున్న ఎనిమిది ట్రాక్టర్ లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్ లు, ఓనర్ ల పై కేసులు నమోదు చేసినట్లు ఎస్ ఐ వెంకటేష తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :**
రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలో గల నేషనల్ హైవేపై శుక్రవారం రోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇందిరానగర్ గ్రామానికి చెందిన దుర్గం చిన్నయ్య 40 మృతి చెందాడు. వివరాలలోకి వెళితే ఇంద్రానగర్ గ్రామానికి చెందిన దుర్గం చిన్నయ్య డ్రైవర్ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. శుక్రవారం రోజున ఉదయం ఎరుగటి వెంకటేష్ తో కలిసి రెబ్బెనకు పని నిమిత్తం వెళ్లి తిరిగి ఇందిరానగర్ చేరుకున్నాడు ఇందిరానగర్ లోని నేషనల్ హైవే రోడ్డు దాటుతుండగా కాగజ్నగర్ ఎక్స్ రోడ్ వైపు నుండి రెబ్బెన వైపు వెళుతున్న కారు చిన్నయను ఢీకొనగా తీవ్రంగా గాయపడ్డాడు గాయపడిన చిన్నయ్యను రెబ్బెన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం బెల్లంపల్లి ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దుర్గం చిన్నయ్య భార్య లలిత ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన టీఎస్ 01 ఈ ఈ 6393 నెంబర్ గల కారు నడిపిన ఆశిష్ మల్లేష్ చెన్నూరి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్ పేర్కొన్నారు

# హనుమాన్ భక్తులకు బిక్ష వడ్డించిన ముస్లింలు



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి :**
బెల్లంపల్లి పట్టణం కన్నాల బస్తీలో కండె సుమన్ స్వామి ఇంట్లో హనుమాన్ దీక్ష చేపట్టిన స్వాముల బిక్ష కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేసి మతసామరస్యాన్ని ఘనంగా చాటారు గౌస్ ఏ ఆజం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు షేక్ ముక్తార్ ఖాద్రి, కోశాధికారి షేక్ సాబీర్,రఫీలు. స్వాములు కూడా మత సమరస్యాన్ని ఘనంగా చాటుతూ అతడికి ఆశీర్వచనాలు ఇచ్చారు. మత సామరస్యాన్ని చాటుతున్న ముస్లిం సోదరులకు స్వాములు ధన్యవాదాలు తెలిపారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

**-కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం సేకరణ ప్రక్రియను ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సజావుగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరుతెన్నులపై శుక్రవారం రాత్రి సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ, ధాన్యం సేకరణ తీరును పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం సేకరించారు, గతేడాది ఇదే సమయానికి ఎంత మేరకు సేకరణ జరిగింది తదితర అంశాలను పరిశీలించాలన్నారు. ఎక్కడైనా సమస్యలు గుర్తిస్తే వెంటనే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఎక్కడ కూడా ఏ ఒక్క కేంద్రంలోనూ ధాన్యం కొనుగోళ్లకు ఇబ్బందులు ఏర్పడకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు అసౌకర్యం కలుగకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు. ముఖ్యంగా ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు (ప్యాడి క్లీనర్లు), గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు త్వరితగతిన బిల్లులు చెల్లించేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం సేకరణలో ఇబ్బందులు నెలకొన్నాయనే ఫిర్యాదులకు ఆస్కారం ఉండకుండా చిత్తశుద్ధితో పని చేయాలని, ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తూ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సెల్ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ వాహన తనిఖీల్లో ఎలాంటి ఆధారాలు లేని రూ. 1.20 లక్షల సీజ్

**-వివరాలు తెలిపిన సిఐ సంతోష్ కుమార్**



**అక్షర విజేత ,తాండూర్ :**
తాండూరు పట్టణంలోని శుక్రవారం పోలీస్ స్టేషన్ ముందు పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా సాయిపూర్ ప్రాంతానికి చెందిన పవన్ కుమార్ రూ. 1లక్ష 20వేలను తరలిస్తుండగాన్ని గుర్తించారు. వెంటనే వాటిని సీజ్ చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ట్రేజరీకి తరలించినట్లు సీఐ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నిబంధనలకు నిబంధన ప్రకారం ఎవరైనా రూ. 50 వేలకు మించి నగదును తరలిస్తే ఆధారాలు తప్పనిసరి ఉండాలని పేర్కొన్నారు

# ఉస్మానియా లో ఎం బి బి ఎస్ కాన్వొకేషన్ పొందిన కట్ట అర్చన

**-డాక్టర్ గా ప్రజలకు సేవ చేస్తా**



**అక్షర,విజేత నిజామాబాద్ ప్రతినిధి:**
దర్పల్లి మండలం వాడి గ్రామానికి చెందిన కట్ట అర్చన ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసి శుక్రవారం కళశాల నుంచి ఉస్మానియా స్నాతకోత్సవం "కాన్వొకేషన్" అందుకుంది. కాగ ఈ సందర్భంగా అర్చన తల్లి దండ్రులు హైదరాబాద్ లో జరిగే ఉస్మానియా మెడికల్ కళాశాల కాన్వొకేషన్ 2024 కు హాజరయ్యారు. కాగ కట్ట శంకర్ పిల్లల చదువుల, వ్యాపారం నిమిత్తం ప్రస్తుతం నిజామాబాద్ లో నివాసముంటున్నారు. రవళి ట్రావెల్స్ నడుపుతూ శంకర్ అందరికీ సుపరిచితమే. ఈ సందర్భంగా అర్చన మాట్లాడుతూ.. ఎంబిబిఎస్ పూర్తి చేయాలన్న నా కళ, నా తల్లిదండ్రుల సహకారంతో, నా పట్టుదలతో చదివి ఈరోజు ఎంబిబిఎస్ పట్టా పొందడం సంతోషంగా ఉందని అన్నారు. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన నేను ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేయడం అందుకు నా తల్లిదండ్రులు ఇచ్చిన సహాయ సహకారాలు ఎప్పటికీ మర్చిపోను అని అన్నారు. డాక్టర్ గా ప్రజలకు సేవ చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. డాక్టర్ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, భవిష్యత్తులో పేద ప్రజలకు సేవ చేసి మంచి డాక్టర్ గా గుర్తింపు పొందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# రంజాన్ సందర్భంగా శుభాకాంక్షలు దేవరకద్ర ఎస్ఐ




**అక్షర విజేత దేవరకద్ర :**
దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక ఎస్సై బి.నాగన్నను రంజాన్ పండుగ సందర్భంగా శుక్రవారం నమాజ్ అనంతరం స్థానిక దేవరకద్ర పోలీస్ స్టేషన్ లో ఎస్ఐకి మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా తో సన్మానించి, స్వీట్లు తినిపించడం జరిగింది. అనంతరం ఎస్సై నాగన్న కౌకుంట్ల మీడియా మిత్రుడు ఎండి .యాకుబ్ కి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# 7 లక్షల ఏడు వేల రూపాయలను స్వాదినం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
ఎన్నికల విధుల్లో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగన వార్ ఆదేశాల మేరకు నిజామాబాద్ ఏసిపి రాజా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఎల్లమ్మగుట్ట వద్ద ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా తీసుకెళుతున్న 7.7 లక్షల రూపాయలను మోర దీపక్ అను వ్యక్తి వద్ద నుండి స్వాదినపరుచుకున్నామని పట్టణ సిఐ నరహరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ఎవరూ కూడా అక్రమంగా డబ్బులను తరలించకూడదని పట్టణ ప్రజలకు తెలిపారు ఈ స్వాధీన పరచుకున్న 7.7 లక్షల ఏడు వేల రూపాయలను నిజామాబాద్ ట్రెజరీ యందు డిపాజిట్ చేసి గ్రీవెన్స్ కమిటీకి సమాచారం అందించినట్టు తెలిపారు. ఈ దాడుల్లో పట్టణ ఎస్సై సంజీవ్ ఏ ఎస్ ఐ రామకృష్ణ, సిబ్బంది రమేష్, అనిల్, మనోజ్‌లు

# కొల్చారం మండలంలో పుంజుకుంటున్న కాంగ్రెస్

**- బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక**



**కొల్చారం,అక్షర విజేత :**
కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ , కిష్టాపూర్ గ్రామాలకు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం నాడు మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండ సురేఖ , నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాజిరెడ్డి , మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ , మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు, కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులూరి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు . గతంలో కొల్చారం కంచుకోటగా ఉన్న కాంగ్రెస్ పార్టీ మళ్లీ అదే బాటలో నడుస్తుంది. గత ఐదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో డీలపడ్డ కాంగ్రెస్ ఇప్పుడు ఊరూరా కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారు. మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలు దృష్టిలో పెట్టుకొని బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. చిన్న ఘనాపూర్ గ్రామానికి చెందిన అనంబోయిన వెంకటేశం , బాలయ్య, మధు, పులిబోయిన బిక్షపతి , నర్సింలు , శంకరయ్య, సుధాకర్, కొత్త పోచయ్య , మంద నారాయణ, అంకమ్మ నర్సింలు, మంద వెంకటేశం, మంద శ్రీనివాస్, మంద నర్సింలు , పులిబోయిన మల్లేశం , కిష్టాపూర్ గ్రామానికి చెందిన అంకెల ప్రేమ్ కుమార్ , చిట్కుల సురేష్ , అంకెల మధు, తోషరోహిత్ , తోష నాగరాజు , అరికెల మజస్, క్రాంతి ఇమాన్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# రాంపూర్ లో అఖండ హరినామ సప్తహ కార్యక్రమం



**అక్షర విజేత పిట్లం :**
పిట్లం మండలం రాంపూర్(కలన్) గ్రామంలోని శ్రీరామ దేవాలయం వద్ద అఖండ హరినామ సప్తహ కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పోచయ్య మహారాజ్ మాట్లాడుతూ...11/04/2024 నుండి 18/04/2024 వరకు అఖండ హరినామ సప్తహ కార్యక్రమం జరుగుతుందని,జుక్కల్,మద్నూర్, బిచ్కుంద, పిట్లం ,బాన్సువాడ, నిజాం సాగర్ తదితర మండలాల నుండి భజన మండలి సభ్యులు పాల్గొంటారని తెలిపారు.

# జీవన్ రెడ్డి గెలుపుకు ప్రచారం కొనసాగిస్తున్న గల్ఫ్ బాధితుల సంఘం అధ్యక్షులు



**అక్షర విజేత, మోర్తాడ్ :**
నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం లోని అన్ని మండలాల్లోని, అన్ని గ్రామాల్లో లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని గల్ఫ్ రిటర్నింగ్ సొసైటీ వ్యవస్థాపకులు చాంద్ పాషా ప్రచారం కొనసాగిస్తున్నారు. శుక్రవారం రోజున గల్ఫ్ బాధితుల ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గల్ఫ్ బాధితులకు ప్రచారం చేస్తున్నారు. బాల్కొండ నియోజకవర్గంలో గల్ఫ్ బాధితులకు గత 20 సంవత్సరాలుగా తాను అన్ని విధాలుగా సేవ చేశానని, బాల్కొండ నియోజకవర్గంలో గల్ఫ్ బాధితులకు తాను సుపరిచితుడునని చాంద్ పాషా పేర్కొన్నారు. గల్ఫ్ బాధితుల కోసం 20, ఏళ్లుగా బాధితులకు అండగా ఉంటూ, అటు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ గల్ఫ్ బాధితుల కు ఎంతో కృషి చేశానన్నారు. గల్ఫ్ బాధితుల సంక్షేమానికై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ద్వారా అప్పటి బారాస ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తే, గల్ఫ్ బాధితుల ఎన్నారై వెల్ఫేర్డు ఏర్పాటు చేస్తానని మోసం చేసిందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్సీ, లోకసభ కాంగ్రెస్అభ్యర్థి టి. జీవన్ రెడ్డి, తోపాటు తాను సైతం వెళ్లి సీ.ఎం .రేవంత్ రెడ్డి ని కలిసి గల్ఫ్ బాధితుల గోడును విన్నవించి గల్ఫ్ బాధితుల సంక్షేమానికై ఎన్ఆర్ఐ వెల్ఫేర్ బోర్డుతోపాటు, గల్ఫ్ బాధితుల కుటుంబాలకు ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా అందించేలా ప్రస్తుత లోకసభ అభ్యర్థి జీవన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేయించి చూపించారని గల్ఫ్ బాధితుల వెల్ఫే సంఘం అధ్యక్షులు చాంద్ పాషా అన్నారు. లోకసభ కాంగ్రెస్ అభ్యర్థిగా టీ .జీవన్ రెడ్డిని గెలిపిస్తే దేశవ్యాప్తంగా గల్ఫ్ బాధితుల సంక్షేమానికై ఎన్ఆర్ఐ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తారని చాంద్ పాషా అన్నారు. శుక్రవారం రోజున ఏరుగట్లమండలంలోని తాళారంపూర్ ,గుమ్మిరాల, మోర్తాడ్ మండలంలోని గ్రామాలలో గల్ఫ్ బాధితుల ఎన్ఆర్ఐ వెల్ఫోర్డు డిక్లరేషన్ పోస్టర్లను గల్ఫ్ బాధితులతో పాటు చాంద్ పాషా అవిష్కరించారు. ఈసారి జరిగే ఎన్నికల్లో లోకసభ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపిస్తే పార్లమెంటులో ఎన్నారై పాలసీ దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు జీవన్ రెడ్డి కృషి చేస్తానని చాంద్ పాషా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గల్ఫ్ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉచిత మధ్యాహ్న భోజనం



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**
నగరంలోని ఖాలీల్ వాడి లో ఉన్న జిల్లా కేంద్ర గ్రంధాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న పేద విద్యార్థులకు శ్రీ ధన్ పాల్ లక్ష్మీభాయ్ అండ్ విఠల్ గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా శుక్రవారం దాదాపు రెండువందల మందికి ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో నిరుద్యోగులు అంత ఏకమై ఆనాడు తెలంగాణ వస్తే మన కొలువులు మనకు వస్తాయి అని, కొట్లాడి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నారని అన్నారు. కానీ గత ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చేయి చూపెట్టి, నిరుద్యోగులు ఉరితాళ్లకు ఎలాడాల్సిన పరిస్థితిని చూశామని , ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ కోరారు. ఎన్నికల కోడ్ అనంతరం రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పినట్టుగా ఉద్యోగ అవకాశలు సకాలంలో కల్పించాలని, నిరుద్యోగ భృతి 4000 వేలు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో నిరుద్యోగుల తరుపున ఉద్యమం చేపడతాం అని పేర్కొన్నారు, పేద విద్యార్థులకు తన ట్రస్ట్ ద్వారా సేవలాందించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అని, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న నిరుద్యోగులు ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని,భారతదేశం యొక్క భవిష్యత్తు యువత చేతిలో ఉందని,గొప్ప ప్రయోజకులై తల్లితండ్రులకు, మన ఇందూర్ కీ మంచి పేరు ప్రతిష్టలు తేవాలఅన్నారు. ఎల్లప్పుడూ తమ ట్రస్ట్, కేంద్రప్రభుత్వం నిరుద్యోగ యువతకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని, నిరుద్యోగాని తగ్గించడం కోసం తన వంతుగా ఆరు నెలలకు ఒకసారి బిగ్ జాబ్ మేళా నిర్వహిస్తామని అన్నారు. వేసవి కాలంలో ఎండలు మండిపోతుండటంతో గ్రంధాలయంలో కూలర్ ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యే గారికి విన్నవించుకోగా, వెంటనే ధన్ పాల్ స్పందిస్తూ గ్రంధాలయ అధికారితో మాట్లాడి కూలర్లు ఏర్పాటు చేయాలనీ ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ ఇల్లేందుల మమత ప్రభాకర్, మఠం పవన్, ఆనంద్, పవన్ ముందడ తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి..!!

**-సైబర్ నేరగాళ్లు వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే ఎవరు కూడా చెప్పొద్దు..!!**
**-మండల ప్రజలు అప్రమత్తంగా ఉండి సైబర్ మోసగాళ్లకు చెక్ పెట్టాలి..!!**
**-సైబర్ నేరగాల నుండి ఎవరైనా మోసపోతే వెంటనే 1930 అనే నెంబర్ కు ఫిర్యాదు చేయండి..!!**

**అక్షర విజేత వీపనగండ్ల:**
వీపనగండ్ల మండల ప్రజలు సైబర్ మోసగాల నుండి అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై నందీకర్ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అప్రమత్తతతోనే సైబర్ మోసాలకు చెక్ పెట్టవచ్చని ఎస్సై నందీకర్ అన్నారు. సైబర్ మోసగాళ్లు ఏటీఎం నెంబర్లు మరియు సివిసి నెంబర్లు,ఓటిపిలు అడిగితే ఎవరు కూడా వారికి చెప్పొద్దని తెలిపారు. కావున మండల ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉంటూ మోసాలు జరుగు విధానం పట్ల అవగాహన ఉంటే చాలా వరకు నేరాలను తగ్గించవచ్చని అన్నారు. అదేవిధంగా ఒక వ్యక్తికి ఏదైనా ఆశ చూపించి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు వస్తాయని,అతని నుంచి వ్యక్తిగత సమాచారం తీసుకుని సైబర్ నేరం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వ్యక్తిగత సమాచారం కోసం బ్యాంకు అకౌంట్,పాన్ కార్డు,ఇతర అకౌంట్లు బ్లాక్ అవుతుందని భయపెట్టి వారి నుంచి సమాచారాన్ని సేకరించి బ్యాంకు ఖాతాలో ఉన్నటువంటి డబ్బును కొట్టేయడం జరుగుతుందని అన్నారు. ఇదే కాకుండా లాటరీ తగిలిందని మీకు పర్సనల్ లోన్ వస్తుందని ఫోన్ కాల్ గాని,మెసేజ్ గాని వచ్చినట్లయితే ఆశపడకుండా, అనుమానించి వెంటనే



1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్సై తెలిపారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చేయకూడదు. ఒకవేళ వీడియో కాల్ లిఫ్ట్ చేస్తే వాళ్లు నగ్నంగా ఉండి మీరు చేసిన వీడియో కాల్ రికార్డు చేసి,మిమ్మల్ని బెదిరించి డబ్బులు లాగేస్తారని సూచించారు. అదేవిధంగా వేలల్లో పెట్టుబడి,లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్, టెలిగ్రామ్ లో వచ్చే యాప్ లలో డబ్బులను పెట్టుబడిగా పెట్టి ఎవరు కూడా నష్టపోవద్దని ఎస్ఐ తెలిపారు. గత కొద్ది రోజుల క్రితమే ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లాలో "వాక్" అనే యాప్లో ఎంతోమంది డబ్బును పెట్టుబడిగా పెట్టి కోట్లలో నష్టపోవడం జరిగింది. కాబట్టి ఎవరు కూడా సైబర్ మోసగాల నుండి మోసపోవద్దని స్థానిక ఎస్సై నందికర్ మండల ప్రజలకు సూచించారు.

# రైతులను గోసపెట్టిన బీజేపీ, బీఆర్ఎస్ లు

**-పదేళ్లుగా రైతులను పట్టించుకోని బీజేపీ, బీఆర్ఎస్ లు**
**-గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలిపించాలి**
**-బెల్లంపల్లి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు**



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:**
గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, గతంలో పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి మండలంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్, పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జానక్ ప్రసాద్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గంలో గడ్డం వినోద్ ని ఏ విధంగా అయితే భారీ మెజార్టీతో ఆశీర్వదించి గెలిపించారో, అదేవిధంగా పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో గడ్డం వంశీకి సైతం భారీ మెజార్టీ వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి బూత్ లలో గత అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ కాంగ్రెస్ పార్టీకి తీసుకొచ్చారని ప్రస్తుత ఎంపీ ఎన్నికల్లో కష్టపడి పనిచేసే ఆయా బూత్ లలో ఎవరు అధికంగా మెజార్టీ తీసుకువస్తారో వారికే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెండుగా అవకాశాలు ఉంటాయని అన్నారు. గత పదేళ్లలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో పాలించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమి లేదన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన బిజెపి 10 సంవత్సరాలలో ఇచ్చిన ఉద్యోగాలు ఆరు లక్షలు మాత్రమేనని స్వయంగా ప్రధాని పార్లమెంటు లో తెలిపారని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రతి పేదవాడి అకౌంట్లో 15 లక్షల రూపాయలు నల్లదనాన్ని తీసుకొని వచ్చి వేస్తానన్న ప్రధాన మోడీ పదేళ్లలో ఏ ఒక్క పేదవాడి అకౌంట్లో రూపాయి వేయలేదని అన్నారు. ఇలాంటి మాయమాటలు చెప్పి అధికార గద్దెనెక్కిన బిజెపి పార్టీకి ఓటు వేద్దామా ఆలోచించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని బిజెపి ప్రైవేట్ వ్యక్తులకు అమ్మి వేస్తుందని మరోసారి అవకాశం ఇస్తే పూర్తిగా దేశాన్ని తాకట్టుపెట్టే పరిస్థితి నెలకొందన్నారు. రైతులకు ఏ కష్టం వచ్చినా పట్టించుకోని బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు రైతుల పక్షాన నిరసనలు తెలపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతులను పట్టించుకోకుండా అనేక సమస్యలకు గురిచేసిన బిజెపి బీఆర్ఎస్ లను ఓడించాలని రైతుల పక్షపాతి కాంగ్రెస్ కు ఓటు వేయాలని ఆయన కోరారు.

**ఎంపీగా వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలి**
పెద్దపెల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. అందరి అభిమాన నాయకుడు కాక మనవడు అదేవిధంగా ఉత్సాహవంతుడు, విద్యావంతుడు ఆయన వంశీకృష్ణ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి రావడం జరిగిందని, అది గమనించిన కాంగ్రెస్ అధిష్టానం పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణకు అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలు ఆదరించి గెలిపిస్తే తన తాత వెంకటస్వామి, పెదనాన్న వినోద్, తండ్రి వివేకుల అడుగుజాడల్లో నడుస్తూ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాడని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలోని యువతకు మహిళలకు ఉపాధి కల్పించాలనే అతిపెద్ద ఆశయంతో వంశీకృష్ణ ముందుకు వచ్చాడని అలాంటి యువకుడ్ని ఆదరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

**నాలాగే వంశీని ఆదరించండి -ఎమ్మెల్యే వినోద్**
తనను ఆదరించిన బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు నిస్వార్థంగా సేవ చేయాలని రాజకీయాల్లోకి వచ్చిన వంశీకృష్ణను సైతం ఆదరించి పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రజలను కోరారు. దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆయన కోరారు.

**రాష్ట్రం కోసం పోరాడిన కుటుంబం మాది-ఎమ్మెల్యే వివేక్**
తెలంగాణ రాష్ట్రం కోసం తొలి,మలిదశ ఉద్యమాలలో పాల్గొన్న కుటుంబం తమదని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వెంకట వివేక్ వెంకటస్వామి అన్నారు. తొలి దశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం కోసం మా వెంకటస్వామి తీవ్రంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా మలిదశ ఉద్యమంలో తాను తన సోదరుడు వినోద్ కలిసి అనేక పోరాటాలలో పాల్గొని కాంగ్రెస్ అధిష్టానాన్ని ఒప్పించడంలో కీలకపాత్ర పోషించామని గుర్తు చేశారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో జైపూర్ పవర్ ప్లాంట్ ప్రారంభించామని, ఆర్ఎఫ్సిఎల్ ఏర్పాటు తో యువతకు ఇక్కడ ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు.

# అన్ని వర్గాలకు సమ న్యాయం చేసే ఏకైక పార్టీ బిజెపి

**-ఎస్సీ వర్గీకరణ బిజెపితోనే సాధ్యం**
**-దాన కుంభకోణంలో కూరుకున్న రంజిత్ రెడ్డిని గడ్డం ప్రసాద్ కుమార్ అక్కున చేర్చుకోవడంలో ఆంతర్యమేమిటి...!**
**- చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరిన చందంగా బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి**
**- మీడియా సమావేశంలో మాట్లాడిన వడ్లనందు ఫౌండేషన్ చైర్మన్**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :**
అన్ని వర్గాలకు న్యాయం చేసే ఏకైక పార్టీ బిజెపి అని వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ వడ్ల నందు పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను గత 18 సంవత్సరాల నుండి తెలంగాణ ఉద్యమ సాధకునిగా టిఆర్ఎస్ పార్టీకి నమ్మిన కార్యకర్తగా కృషి చేశానని ఆయన తెలిపారు. కెసిఆర్ కేటీఆర్ కు నమ్మిన బంటుగా పనిచేసిన ఒక్క నామినేట్ పదవి కూడా లభించలేదని వడ్ల నందు ఆవేదన వ్యక్తపరిచారు. చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరిన విధంగా వికారాబాద్ బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి దాపురించిందని ధ్వజమెత్తారు. రెండు మార్లు వికారాబాద్ ఎమ్మెల్యే టికెట్ ఆశించిన దక్కిన ఫలితం శూన్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను శాయశక్తులా ఓడించేందుకు కృషిచేసిన గడ్డం రంజిత్ రెడ్డిని అక్కున చేర్చుకోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో దాన కుంభకోణం చేశారని ప్రసాద్ కుమార్ పలుమార్లు ఘాటుగా విమర్శించిన విషయం అందరికీ తెలిసిందేనని ఆయన స్పష్టం చేశారు. కిందిస్థాయి నాయకులను ఎదగనీయకుండా అడుగడుగునా అణగదొక్కే మనస్తత్వం కల వ్యక్తి గడ్డం రంజిత్ రెడ్డి అని వడ్ల నందు ఘాటుగా విమర్శించారు. బంగారు తెలంగాణలో భాగంగా కొండాపూర్ నర్సాపూర్ గ్రామాలను దత్తత తీసుకొని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఉత్తమ అవార్డును సాధించామని వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్



గుర్తు చేశారు. తాను సంపాదించిన ఆస్థిలో సుమారు 70% ఆస్థిని ఆపత్కాలంలో ఉన్న ప్రజలను ఆదుకున్నానని ఆయన వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నియంతృత్వ ఒంటెద్దు పోకడలతో బి ఆర్ ఎస్ పార్టీ సర్వ నాశనం అయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువత రాజకీయ అరంగేట్రం చేయడం అత్యంత ఆవశ్యకమని ఆయన నొక్కి వక్కాణించారు. నేటినుండి వడ్ల ఫౌండేషన్ కార్యాలయంలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మీడియా ముఖంగా స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ సుమారు 14 లోక్ సభ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. అప్ కీ బార్ చార్ సౌ సీట్ బిజెపి జీతేగా అని విశ్వాసం వ్యక్తం చేశారు. వికారాబాద్ నియోజకవర్గం నుండి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి సుమారు 70వేల ఓట్లు తెస్తామని ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో కోటపల్లి ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి ధారూర్ మండల సీనియర్ నాయకుడు రాజు నాయక్ కొండాపూర్ కలాన్ మాజీ సర్పంచ్ తొంట పరమేష్ ఎంపీటీసీ బందయ్య నర్సాపూర్ మాజీ సర్పంచ్ చంద్రయ్య కొండాపూర్ కలాన్ మాజీ ఉపసర్పంచ్ వడ్డే యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరువు కాంగ్రెస్ రెండు కవలపిల్లలు, రేవంత్ సర్కారు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నది

**-కొండపల్లి శ్రీధర్ రెడ్డి**
**-బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు**

**అక్షర విజేత, మధిర :**
అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు ఇచ్చి తెలంగాణ ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు, మధిర పర్యటన సందర్భంగా స్థానిక బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను రేవంత్ సర్కారు నిలువునా దగా చేసిందని ఆరు గ్యారెంటీలు వట్టి బూటకమేనని తేలిపోయిందన్నారు, రెండు లక్షల వ్యవసాయ రుణమాఫీ హామీపై కాంగ్రెస్ నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలని శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు, కాంగ్రెస్ కరువు కవల పిల్లలని అనావృష్టితో తెలంగాణ వ్యాప్తంగా రైతన్న పంటలు నిలువునా ఎండిపోతున్నాయని పంట నష్టపరిహారాన్ని ఎకరాకు 25 వేల రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, రైతు భరోసా పేరుతో ఎన్నికల సమయంలో ఊదరగట్టిన కాంగ్రెస్ నాయకులు ముఖం చాటేసి తిరుగుతున్నారని పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారానికి వస్తే కాంగ్రెస్ నాయకులను ఎక్కడకక్కడ రైతులు, %జ% వ్యవసాయ కూలీలు నిలదీయాలని శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే నరేంద్ర మోడీ గారు 400 పార్లమెంటు సీట్లు గెలిచి ప్రధానమంత్రి గా చరిత్ర సృష్టించనున్న నేపథ్యంలో ఖమ్మం పార్లమెంటులో కూడా బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ బిజెపి కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, బిజెపి జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, మధిర పట్టణ



అధ్యక్షుడు, పాపట్ల రమేష్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, యువమోర్చ జిల్లా కార్యదర్శి కాసినా నాగభూషణం, పట్టణ ప్రధాన కార్యదర్శులు బియ్యవరపు రామకృష్ణ, పగడాల నాగేంద్రబాబు, ఉపాధ్యక్షులు మాదిరాజ్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు

# బిజెపి బూత్ స్థాయి సమావేశానికి తరలిరండి



**అక్షర విజేత మరిపెడ:**
మరిపెడ మండల ఆఫీసులో మరిపెడ మండల బూత్ స్థాయి సన్నాహక సమావేశం జరిగింది మహబూబాబాద్ జిల్లా పార్లమెంట్ బూత్ స్థాయి సమావేశం జరుగుతుంది ఈ సమావేశానికి గ్రామ స్థాయిలో బూత్ అధ్యక్షులు బూత్ కోఆర్డినేటర్ బిఎల్ లు సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు మండల అధ్యక్షులు ఆపై స్థాయి గల నాయకులు మహబూబాబాద్ లో జరిగే బూత్ స్థాయి సమావేశానికి అధిక సంఖ్యలో హాజరయ్ సమావేశాన్ని సక్సెస్ చేయాలన్నారు. ఈ సమావేశం మరిపెడ మండల అధ్యక్షులు కట్టోజు గంగాధర్ డోర్నకల్ కన్వీనర్ బి వెంకటరెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు బోడ రమేష్ మాజీ అధ్యక్షుడు బింగి రమేష్ గిరిజన బూక్య సుధాకర్ నాయక్ బాబోజిగూడెః గ్రామ అధ్యక్షుడు కొంపల్లి మధు రాము తండ గ్రామ శాఖ అధ్యక్షుడు సక్రు నీలికుర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు అనంతుల సురేష్ ఆధ్వర్యంలో జరిగింది.

# రేషన్ బియ్యం పట్టివేత



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :**
కొమురంభీం జిల్లా రెబ్బెన మండలం దేవలగూడ లోని ఓ షెడ్డులో మహారాష్ట్రకు తరలించుటకు సిద్ధంగా ఉంచిన సుమారు 104. 25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. మర్రి నూతన్ అనే వ్యక్తిపై 6ఏ కేసు నమోదు చేసి పై అధికారులకు నివేదించినట్లు ఎన్ఫోర్స్మెంట్ డీటీ లు జీ. రాజ్ కుమార్ శ్యామ్ లాల్ శ్రీనివాస్ తెలిపారు బియ్యాన్ని సేఫ్ కస్టడీ నిమిత్తం ఎంఎల్ఎస్ పాయింట్ క అప్పగించారు

# జటప్రోలు అంబేద్కర్ విగ్రహానికి కొత్త పెయింట్ వేయించిన కె, మహానంది రెడ్డి

**అక్షర విజేత / పెంట్లవెల్లి :**
జటప్రోలు మెయిన్ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మరియు ఐరన్ గ్రిల్స్ కు దిమ్మెలకు శుక్రవారం, పదివేల రూపాయలతో కొత్త పెయింటింగ్ వేయించిన, కే ,మహానంది రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఒక ఆర్థికవేత్త మరియు సంఘ సంస్కర్త, భారతీయ అంటరాని (దళిత) సమాజ అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేశారు.తాను వెనుకబడిన తరగతికి చెందినవాడు, అతను చాలా చిన్న వయస్సు నుండి వివక్షను ఎదుర్కొన్నాడు అని.భారతదేశం అంతటా అంటరానివారిని సంఘటితం చేయడం ద్వారా అనేక సామాజిక మరియు రాజకీయ సంస్కరణలను తీసుకువచ్చిన ఘనత ఆయనది. అతను అంటరాని సమాజం యొక్క రాజకీయ మరియు సామాజిక హక్కుల కోసం అలాగే వివక్షకు వ్యతిరేకంగా పోరాడాడు మరియు రాజ్యాంగాన్ని రూపొందించడానికి అంబేద్కర్ చేసిన కృషిని గుర్తుచేసుకోవాలి అని అన్నారు సమానత్వం, న్యాయం మరియు మానవత్వం కోసం పోరాడడం అంబేద్కర్ యొక్క గొప్ప లక్షణం.కుల వివక్షకు వ్యతిరేకంగా బాబాసాహెబ్ చేసిన పోరాటం మన ప్రజాస్వామ్య మరియు లౌకిక దేశానికి మూలాధారం.అని ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ సమాన హక్కులు అందించిన మహానుభావుడు అంబేద్కర్ అని ఏప్రిల్ 14 జయంతి కోసం అంబేద్కర్ విగ్రహానికి నూతన పెయింట్ ను వేయించడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా అంబేద్కర్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, విగ్రహానికి కొత్త కలరు వేయించిన, మహానంది కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,

# రిటైర్మెంట్ వయసు పై వస్తున్న వార్తలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి టిఎస్ యుటిఎఫ్

**అక్షర విజేత, మధిర :**
ఉద్యోగుల వయసు 61 సం. లేదా 33 సంవత్సరాల సర్వీసు పూర్తైతే రిటైర్మెంట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లుగా కొన్ని పత్రికలు, టివి చానల్స్ లో వైరల్ అవుతున్న వార్త పై ప్రభుత్వం స్పష్టతనివ్వాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది. ఈ వార్తపై సాధారణ పరిపాలనా శాఖ, ఆర్థిక శాఖ అధికారులను సంప్రదించగా తమకు తెలియదని అంటున్నారు. పార్లమెంటు ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉన్న సందర్భంలో విధాన పరమైన నిర్ణయాలు తీసుకునే అధికారం మంత్రివర్గానికి గానీ అధికారులకు గానీ లేదని చెప్తున్నారు. ఇటువంటి గాలి వార్తలను ప్రచారంలో పెట్టి ఉద్యోగులను గందరగోళంలోకి నెట్టి ఎన్నికల్లో లబ్ది పొందాలనే ఆలోచనతో ఎవరైనా చేస్తున్నారేమో అనే సందేహం కలుగుతున్నది. నిజంగానే అటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఉంటే దానిని టిఎస్ యుటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. సర్వీసును 33 సంవత్సరాలకు పరిమితం చేయటం సమంజసం కాదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై వివరణ ఇవ్వాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తున్నది

# స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో ఏకరూప దుస్తులు పంపిణీ



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**
నగరంలో మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం దివ్యాంగుల పాఠశాలలో ఉబంటు ట్రస్ట్ ఆఫ్ ఇండియా ద్వారా స్నేహ సొసైటీ వసతి గృహంలో చదువుకునే అందులకు మానసిక దివ్యాంగులకు ఏకరూప దుస్తులు సివిల్ దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉబంటు ట్రస్టు కోశాధికారి దేవాగాం రామాచారి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఐఏఎస్ అధికారి తోగర్ల చిరంజీవవులు ఆధ్వర్యంలో ఉబంటు ట్రస్టు ఏర్పాటు చేసి భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో పని చేస్తుందని, ప్రధానంగా ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు వరద బాధితులకు బట్టలు, నిత్యవసరాల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే నిరుపేద విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ, స్నేహ సొసైటీ లో చదువుకునే నిరుపేద దివ్యాంగులకు ఏకరూప దుస్తుల పంపిణీ, సివిల్ దుస్తుల పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈరోజు 70 మంది మానసిక అంద దివ్యాంగులకు యూనిఫాంలో పంపిణీ చేశామన్నారు. భవిష్యత్తులో జిల్లాలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రధాన కార్యదర్శి యస్. సిద్దయ్య ,ప్రిన్సిపాల్ యస్.జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, మానసిక పాఠశాల సిబ్బంది అందుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ

**-మల్లేశం గౌడ్**

**-కాంగ్రెస్ పార్టీ సన్నాహ సమావేశానికి భారీగా తరలిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**కొల్చారం, అక్షర విజేత :**
నర్సాపూర్ లో జరిగే కాంగ్రెస్ పార్టీ సన్నాహ సమావేశానికి కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున బయలుదేరారు. శుక్రవారం మధ్యాహ్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులూరి మల్లేశం గౌడ్ , సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్, గోవర్ధన్, మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సర్పంచులు ఎంపీటీసీలు సన్నాహ సమావేశానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కొల్చారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ గతంలో బి ఆర్ఎస్ ప్రభుత్వం కొల్చారం మండలానికి ఒక డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన పాపానలేదని ఆయన ఆరోపించారు. బి ఆర్ఎస్ పార్టీ నాయకులు లేనిపోని మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నోటుకి వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు సవాల్ విసిరారు. అలాగే బిజెపి ప్రభుత్వం జైశ్రీరామ్ అనే నినాదంతో ప్రచారం చేస్తున్నారని, రాముడు అంటే అందరివాడు కులాల కతీతంగా బిజెపి నాయకులు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఏది ఏమైనాప్పటికీ మన మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ను భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మన అందరిపై ఉందని మల్లేశం గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవన్న గారి శేఖర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల కంటే ఇప్పుడు వచ్చే ఎంపీ ఎన్నికల్లో కొల్చారం మండలం నుంచి భారీ మెజార్టీ కాంగ్రెస్ పార్టీకి తీసుకురావాలని , ప్రతి కార్యకర్త సైనికుల పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మదన్నను గెలిపించుకునే బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు.

# పార్లమెంట్ సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలి

**-నాగర్ కర్నూలు జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెల్టూర్ రేణయ్య పిలుపు**



**అక్షర విజేత:అచ్చంపేట :**
రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని గెలిపే లక్ష్యంగా ఈనెల 14వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే పార్లమెంటు సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ నాగర్ కర్నూల్ జిల్లా అడ్మిన్ ఉపాధ్యక్షుడు వెల్టూరి రేణయ్య పిలుపునిచ్చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సమీక్షిస్తున్న సందర్భంలో డాక్టర్ మల్లు రవి ని గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ అభిమానులు,నాయకులు, కార్యకర్త,ముందుకు వెళ్లాలని ఆయన కోరారు.కాంగ్రెస్ పార్టీలో అన్ని అనుబంధ సంఘాలు నాయకులు నిస్వార్ధంగా పనిచేసి అత్యధిక మెజార్టీతో డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చాడు.ఇందులో భాగంగాలోనే ఈనెల 14న డా..బి ఆర్.అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకుని పార్లమెంట్ సమీక్ష సమావేశం నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఆదివారం ఉదయం 10.30 గంటలకు స్థలం:సాయి గార్డెన్ నాగర్ కర్నూల్ లో జరుగుతున్నాదని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా
మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, శివసేన రెడ్డి తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు,డా.మల్లు రవి పార్లమెంట్ అభ్యర్థి,చిన్నారెడ్డి ప్లానింగ్ కమిటీ వైస్ చైర్మన్,సంపత్ ఏఐసీసీ కార్యదర్శి,డా.వంశీకృష్ణ ఎమ్మెల్యే అచ్చంపేట,కసిరెడ్డి నారాయణ రెడ్డి ఎమ్మెల్యే కల్వకుర్తి,మేఘారెడ్డి ఎమ్మెల్యే వనపర్తి,రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే నాగర్ కర్నూల్,దామోదర్ రెడ్డి ఎమ్మెల్సీ,సరిత జడ్పీ చైర్మన్ గద్వాల,జగదీశ్వర్ రావు ఇరిగేషన్ చైర్మన్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జిలు,సురభి దీవెది, ఖలీద్ హహ్మద్,పార్లమెంట్ ఇంచార్జిలు,మెరుగు రమేష్ రెడ్డి, వంగ భాస్కర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా కమిటీ సభ్యులు హాజరవుతున్నారని,పార్లమెంట్ నియోజకవర్గంలో అన్ని నియోజకవర్గల యువజన కాంగ్రెస్ బాధ్యులు అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్లు మండల అధ్యక్షులు,మండల కమిటీ సభ్యులు,గ్రామ కమిటీ అధ్యక్షుడు, అందరూ ఈ పార్లమెంట్ సమీక్ష సమావేశాని విజయవంతం చేయాలని ప్రతి మండల అధ్యక్షుడు 50 మందికి తగ్గకుండా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# మిడ్జిల్ మండల కేంద్రంలో మిడ్జిల్ మరియు ఊర్కొండ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం.




**అక్షర విజేత :జడ్చర్ల:**
మన పార్లమెంట్ అభ్యర్థి వంశన్న గెలుపు ఖాయం:
ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మహబూబ్ నగర్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంధ్ రెడ్డి , ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి , యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వచ్చే మే నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు పురస్కరించుకొని ఈరోజు గౌరవనీయులు జడ్చర్ల లిశాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి లి సారథ్యంలో మిడ్జిల్ మండల కేంద్రంలో మిడ్జిల్ మరియు ఊర్కొండ మండలాల ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథి పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన వారికి టికెట్ల కేటాయింపులు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఉమ్మడి మిడ్జిల్ మండలం నాకు అత్యంత దగ్గరైన మండలమని అన్నారు. ఉమ్మడి మిడ్జిల్ మండలాల నుంచి భారీ మెజార్టీ వచ్చేలా బాధ్యత మీరు తీసుకోండి. మీ ఉమ్మడి మండలానికి కావలసిన అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నిధులు తీసుకొస్తానని అన్నారు. నా యొక్క గెలుపు బాధ్యత ఉమ్మడి మిడ్జిల్ మండలంలోని ప్రతి కార్యకర్త తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మిడ్జిల్ మండలంలోని కొత్తూరు నుండి కొత్తపల్లి వరకు 37 కోట్లు నిధులు డబల్ రోడ్డు కోసం శాంక్షన్ చేయించానని అన్నారు. గడిచిన 3 నెలల్లోనే జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్ల కోసం 160 కోట్లు నిధులు తీసుకొచ్చానని అన్నారు. ఊర్కొండ మండలంలోని జకినాలపల్లి గ్రామంలో ఉన్న తుర్కచెరువుకు 11 కోట్ల నిధులు కావాలని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరడం జరిగిందన్నారు. ఊర్కొండ మండలంలోని ఊర్కొండ పెట నుండి జిల్లెల్ల వరకు బీటీ రోడ్డు వేయిస్తానని అన్నారు.పార్లమెంట్ ఎన్నికలు ముగిసాక ఊర్కొండ మండలంలోని బీటీ రోడ్ల కోసం 20 నుంచి 30 కోట్ల వరకు నిధులు మండలానికి తీసుకొస్తానని అన్నారు. మిడ్జిల్ మండలానికి 220%ఎజ% నూతన సబ్ స్టేషన్ తొందర్లోనే ముఖ్యమంత్రి తో మాట్లాడి శాంక్షన్ చేయిస్తానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శివసేన రెడ్డి కి ఫోన్ చేసి మిడ్జిల్ మండలానికి ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తాను. కానీ పార్లమెంట్ ఎన్నికల్లో అధిక మెజార్టీ తీసుకురావాలని చెప్పారని అన్నారు. రెండు మండలాలకు చెందిన ప్రతి కార్యకర్త,నాయకులు కష్టపడి పనిచేసి మన అభ్యర్థి వంశిచంద్ రెడ్డి కి ఉమ్మడి మండలం నుంచి భారీ మెజారిటీ తీసుకొచ్చి గిఫ్ట్ గా ఇవ్వాలని అన్నారు.

# నగరాన్ని స్మార్ట్ సిటీగా చేయడమే తన లక్ష్యం

**- చాయ్ పే చర్చలో ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
నిజామాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతానని నిజామాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ అన్నారు. శుక్రవారం నగరంలోని శివాజీ నగర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో పాల్గున్నారు. స్థానికులు, స్థానికంగా ఉన్న సమస్యలపై ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తీరుతానని ఆయన హామీ ఇచ్చారు. హైదరాబాద్ లాంటి మహానగరాలకు డీటుగా నిజామాబాద్ నగరాన్ని కూడా ప్రజలకు సౌలభ్యంగా ఉండేందుకు విశాలమైన రోడ్లు పార్కులు, ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ఫ్లైఓవర్ బ్రిడ్జిలు కూడా నిర్మించే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. మరోసారి అవకాశం ఇస్తే ఖచ్చితంగా అభివృద్ధి చేసి తీరుతానని



అన్నారు. అదేవిధంగా గతంలో జిల్లాలో కేవలం ఒకే ఒక్క రైల్వే బ్రిడ్జి ఉండేదని, తాము అధికారంలోకి వచ్చాక, ఎంపీగా గెలిచాక ఐదేళ్లలో ప్రధాని మోడీతో సహ ఇతర కేంద్ర మంత్రులను ఒప్పించి జిల్లాకు అదనంగా మరో 8 రైల్వే బ్రిడ్జిలను మంజూరు చేయించానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, కార్పొరేటర్లు న్యాలం రాజు, మల్లేష్ యాదవ్, బిజెపి నాయకులు లక్ష్మీనారాయణ, కిషోర్, లతోపాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# జటప్రోలు అంబేద్కర్ విగ్రహానికి కొత్త పెయింట్ వేయించిన కె, మహానంది రెడ్డి

**అక్షర విజేత / పెంట్లవెల్లి :**



జటప్రోలు మెయిన్ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మరియు ఐరన్ గ్రిల్స్ కు దిమ్మెలకు శుక్రవారం, పదివేల రూపాయలతో కొత్త పెయింటింగ్ వేయించిన, కే ,మహానంది రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఒక ఆర్థికవేత్త మరియు సంఘ సంస్కర్త, భారతీయ అంటరాని (దళిత) సమాజ అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేశారు.తాను వెనుకబడిన తరగతికి చెందినవాడు, అతను చాలా చిన్న వయస్సు నుండి వివక్షను ఎదుర్కొన్నాడు అని.భారతదేశం అంతటా అంటరానివారిని సంఘటితం చేయడం ద్వారా అనేక సామాజిక మరియు రాజకీయ సంస్కరణలను తీసుకువచ్చిన ఘనత ఆయనది. అతను అంటరాని సమాజం యొక్క రాజకీయ మరియు సామాజిక హక్కుల కోసం అలాగే వివక్షకు వ్యతిరేకంగా పోరాడాడు మరియు రాజ్యాంగాన్ని రూపొందించడానికి అంబేద్కర్ చేసిన కృషిని గుర్తుచేసుకోవాలి అని అన్నారు సమానత్వం, న్యాయం మరియు మానవత్వం కోసం పోరాడడం అంబేద్కర్ యొక్క గొప్ప లక్షణం.కుల వివక్షకు వ్యతిరేకంగా బాబాసాహెబ్ చేసిన పోరాటం మన ప్రజాస్వామ్య మరియు లౌకిక దేశానికి మూలాధారం.అని ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ సమాన హక్కులు అందించిన మహానుభావుడు అంబేద్కర్ అని ఏప్రిల్ 14 జయంతి కోసం అంబేద్కర్ విగ్రహానికి నూతన పెయింట్ ను వేయించడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా అంబేద్కర్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, విగ్రహానికి కొత్త కలరు వేయించిన, మహానంది కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,